తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

కరీంనగర్ - నిజామాబాద్

రాజన్న సిరిసిల్ల | కామారెడ్డి

పెద్దపల్లి | జగిత్యాల

సోమవారం

29 డిసెంబర్ 2025

పేజీలు : 8

Follow :


## నూతన సర్పంచును సన్మానించిన సుందరం ఫౌండేషన్ సభ్యులు..

**రామగిరి, జనంసాక్షి :**
రామగిరి మండలం రత్నాపూర్ గ్రామ నూతన సర్పంచ్‌గా ఎన్నికైన పల్లె ప్రతిమ పీవీరావును ఆదివారం కమాన్ పూర్ మండలానికి చెందిన సుందరం ఫౌండేషన్ సభ్యులు ఘనంగా సన్మానించారు. కమాన్ పూర్ మాజీ ఎంపీటీసీ, సుందరం ఫౌండేషన్ ఫౌండర్ బోనాల వెంకటస్వామి పటేల్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ప్రజలకు మరింత చేరువ కావాలని ఆయన ఆకాంక్షించారు. ఎంపీటీసీగా,సర్పంచ్‌గా మరోసారి సర్పంచ్‌గా గెలవడం ప్రజలలో వారికి ఉన్న పట్టుకు నిదర్శనమన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు చిప్పకుర్తి అరవింద్, చెన్నోజు చంద్రశేఖర్, దండే తిరుపతి,కుక్క వరప్రసాద్ పాల్గొన్నారు.



## రాజన్న ఆలయ విస్తరణ పనులు వేగవంతం చేయాలి

### ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



**వేములవాడ, డిసెంబర్ 28 (జనంసాక్షి):** రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం విస్తరణ పనులు మరింత వేగవంతంగా చేపట్టాలని ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ అధికారులను ఆదేశించారు. ఆదివారం సాయంత్రం ఆయన తన క్యాంప్ కార్యాలయంలో రాజన్న ఆలయం విస్తరణ పనులపై నిర్వహించిన సమీక్ష సమావేశం నిర్వహించారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేములవాడకు వచ్చే భక్తులకు ఎలాంటి లోటుపాట్లు కలగకుండా, దర్శన సౌకర్యాలు, మౌలిక వసతులు పకడ్బందీగా కల్పించాలని సూచించారు. ఆలయ విస్తరణ పనులు నిర్ణీత కాలవ్యవధిలో నాణ్యతతో పూర్తి చేయాలని అధికారులను కోరారు. ఈ సమావేశంలో ఆర్కిటెక్ట్ శ్రీ సూర్యనారాయణ మూర్తి, ఐఐటీ ప్రొఫెసర్ శ్రీ సుబ్రహ్మణ్యం, స్ట్రక్చరల్ ఇంజనీర్ శ్రీధర్ రెడ్డి, ఆర్ అండ్ బీ, బీఎస్సీ ఎస్సీ అధికారులు రాము, ఈ నరసింహ చారి, దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారి సపతినాయగం వల్లి నాయకం, ఈఈ దుర్గాప్రసాద్, ఆలయ ఈవో రమాదేవి, ఆలయ ఈఈ రాజేష్, డీఈలు రఘునందన్, మైపాల్ రెడ్డి, ఏఈఓ అశోక్ కుమార్, ఆలయ అర్చకులు చంద్రగిరి శరత్, మామిడిపల్లి శరత్‌తో పాటు ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటిన ట్రాఫిక్ సీఐ రాజేశ్వర్‌రావు..



**గోదావరిఖని, జనంసాక్షి :**
విధుల్లో మానవత్వం చాటిన ట్రాఫిక్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ బి.రాజేశ్వర్‌రావు. రాజీవ్ హైవేపై ఆదివారం ప్రమాదం జరిగింది. ప్రమాద స్థలంలో ట్రాఫిక్ సీఐ రాజేశ్వర్‌రావు మానవీయతను చాటుకున్నారు. ట్రాఫిక్ నియంత్రణతో పాటు ప్రాణరక్షణలో ముందుండి ప్రమాదంలో ఉన్న మహిళను గోదావరిఖని ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పెద్దపల్లి జోన్, గోదావరిఖని మున్సిపల్ టీ-జంక్షన్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మోటార్ సైకిల్‌పై ప్రయాణిస్తున్న దంపతులు తీవ్రంగా గాయపడ్డారు. సంఘటన సమయంలో అక్కడే ఉన్న రామగుండం ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ బి.రాజేశ్వరరావు వెంటనే స్పందించి గాయపడిన వారిని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అలాగే ప్రమాదానికి కారణమైన కారును, డ్రైవర్‌ను గోదావరిఖని వన్‌టౌన్ పోలీసులకు అప్పగించారు. విధుల్లో భాగంగా ట్రాఫిక్ నియంత్రణను సమర్థవంతంగా నిర్వహిస్తూనే.. మానవత్వాన్ని చాటుతూ ఇన్‌స్పెక్టర్ చూపిన చొరవను స్థానికులు అభినందించారు. ఈ ఘటనతో ట్రాఫిక్ పోలీసులు ప్రజల భద్రత..ప్రాణరక్షణలోనూ ముందుంటారనే నమ్మకం ప్రజల్లో మరింత బలపడిందని పోలీసులు పేర్కొన్నారు.

## న్యూ బ్యాంక్వెట్ మినీ ఫంక్షన్ హాలును ప్రారంభించిన పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు

**సుల్తానాబాద్,డిసెంబర్ 28(జనంసాక్షి) :**
సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలోని సుభాష్ నగర్ లో నూతనంగా నిర్మాణం చేసిన న్యూ బ్యాంక్వెట్ మినీ ఫంక్షన్ హాలును ఆదివారం పెద్దపెల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే విజయ రమణారావు మాట్లాడుతూ మినీ ఫంక్షన్ హాల్ అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా, నిర్వాహకులు తగుజాగ్రత్తలు తీసుకొని అన్ని సౌకర్యాలు కల్పించాలన్నారు. శుభ కార్యములకు న్యూ బ్యాంక్వెట్ మినీ ఫంక్షన్ హాల్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని, ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, మాజీ సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దన్నాయక్ దామోదర్ రావు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు చిలుక సతీష్,మాజీ జిల్లా పరిషత్ సభ్యులు ఐల రమేష్,అమీర్ శెట్టి రాజలింగం, అమీర్ శెట్టి తిరుపతి, కందుకూరి ప్రకాష్ రావు, రిటైర్డ్ ప్రొఫెసర్ రుద్రారపు కనకయ్య, ముస్త్యాల రవీందర్, రాజేంద్రప్రసాద్, హకీమ్, రహీం, పహీమ్, నిర్వాహకులు మహమ్మద్ అలీ తోపాటు తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కరీంనగర్ కార్పొరేషన్ లోని పలు డివిజన్ల లో పార్టీ పతాకాల ఆవిష్కరణ

### వందేమాతరం గీతం ఆలపించి కరీంనగర్ లోనే వివిధ డివిజన్ల లో కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించిన కరీంనగర్ కార్పొరేషన్ అధ్యక్షులు వైద్యుల అంజన్ కుమార్

**కరీంనగర్ జిల్లా బ్యూరో, డిసెంబర్ 28 (జనంసాక్షి):**
140 సంవత్సరాల క్రితం భారతదేశంలో బ్రిటిష్ పరిపాలన సమయంలో 72 మంది మేధావులతో కూడిన సమావేశంలో కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావం జరిగిందని కరీంనగర్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అంజన్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా అంజన్ కుమార్ మాట్లాడుతూ... బొంబాయిలో బ్రిటిష్ అధికారి ఏవో హ్యూమ్ నేతృత్వంలో 72 మంది మేధావులను పిలిపించి డబ్ల్యు సి బెనర్జీ అధ్యక్షతన భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ ని ప్రకటించారని, మహాత్మా గాంధీ, జవహర్లాల్ నెహ్రూ, మాలవ్య, దాదాబాయి నౌరోజి, సర్దార్ వల్లభాయ్ పటేల్, సుభాష్ చంద్రబోస్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మూలాన అబ్దుల్ కలాం ఆజాద్ తదితర స్వాతంత్ర సమరయోధులు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా పోరాటాలు చేశారన్నారు. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులుగా మల్లికార్జున ఖర్గే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులుగా మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారాధ్యంలో రాష్ట్రం అభివృద్ధిలో ముందుకు వెళుతుందని వారి అడుగుజాడల్లో తామంతా నడుస్తూ పార్టీ అభివృద్ధికై పాటుపడుతున్నామని తెలిపారు. కరీంనగర్ పట్టణంలోని డివిజన్ నెంబర్ 2లో కొలగాని అనీల్ ఆధ్వర్యంలో డివిజన్ నెంబర్ 3లో మాజీ కార్పొరేటర్ కాశెట్టి శ్రీనివాస్, కాంగ్రెస్ నేత మూల రవీందర్ రెడ్డి, కృష్ణారెడ్డి, ఆకార భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో 8వ డివిజన్ లో గోపు మల్లారెడ్డి ఆధ్వర్యంలో డివిజన్ నెంబర్ 9 మాజీ కార్పొరేటర్ భూమయ్య ఆధ్వర్యంలో, డివిజన్ నం 30 లో ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షులు లింగంపల్లి బాబు ఆధ్వర్యంలో, డివిజన్ నెంబర్ 16 లో బొమ్మ ఈశ్వర్ గౌడ్ ఆధ్వర్యంలో, 14వ డివిజన్ 15 డివిజన్ మడుపు మోహన్, శ్రావణ్ నాయక్ కంకణాల అనిల్ ఆధ్వర్యంలో డివిజన్ నెంబర్ 43 పూనా అనిల్ ఆధ్వర్యంలో, డివిజన్ నెంబర్ 64 అధ్యక్షుడు హైమద్ అలీ ఆధ్వర్యంలో, డివిజన్ నెంబర్ 25 గంట కళ్యాణి శ్రీనివాస్ ఆధ్వర్యంలో, డివిజన్ నెంబర్ 5 భాష ఆధ్వర్యంలో, డివిజన్ నెంబర్ 6 కపిల్ మాధవ్ సాయి కృష్ణ ఆధ్వర్యంలో, డివిజన్ నెంబర్ 31 ఖాదర్ షా ఖాన్ ఆధ్వర్యంలో, డివిజన్ నెంబర్ 59 మాజత్ 33 విక్రమ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ పతాకాలను ఆవిష్కరించడం జరిగిందని తెలిపారు.



## పెద్దపులి జాడ కోసం.. ఫారెస్ట్ అధికారుల వేట



**మంథని, (జనంసాక్షి):** పెద్దపులి జాడ కొరకు పెద్దపల్లి జిల్లా మంథనిలోని ఆరెందా, వెంకటాపూర్ మానేరు చు ట్టూ ప్రక్కల అటవీ ప్రాంతంలో మంథని ఫారెస్ట్ అధికారులు గాలింపు చర్యలు చేపట్టారు. శుక్ర,శని వారం ఆరెందా, వెంకటాపూర్ మానేరులో కనిపించిన పెద్ద పులి పాద ముద్రలు మాత్రం ఆదివారం కనిపించలేదు. దీంతో అధికారులు ఉదయం నుండి పులి పాద ముద్రలు ఎటు వైపు ఉన్నాయని గాలిస్తూన్నారు. అయితే జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలం జాడల్‌పేటలో పెద్ద పులి ఓ రైతు ఎద్దు పై దాడి చేసినట్లు అక్కడ పెద్ద పులి అడుగు ఉన్నట్లుగా సామాజిక మధ్యమాల్లో ఓ వార్త చక్కర్లు కొడుతుంది. ఇక్కడ సంచరించిన పెద్దపులి.. అక్కడ ఎద్దు పై దాడి చేసిన పెద్దపులి ఒక్కటేనా లేదా రెండు పెద్దపులులు తిరుగు తున్నాయోనని స్థానిక ప్రజల నుండి పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. అయితే అక్కడ ఇక్కడ కనిపించని పెద్దపులి రెండు ఒక్కట్టేనా...? కదా..? అని భూపాలపల్లి జిల్లా డిఎఫ్ఓతో ఫోన్ మాట్లాడినట్టు పులి జాడ కొరకు తమ అధికారులు ట్రాకింగ్ చేస్తున్నట్లు పెద్దపల్లి డీఎఫ్ఓ అధికారి శివయ్య తెలిపారు.

## ఓడేడ్ గ్రామంలో పైప్‌లైన్ లీకేజీకి తక్షణ చర్యలు

### గ్రామ సర్పంచ్ పోతిపెద్ది కవిత కిషన్ రెడ్డి



**ముత్తారం డిసెంబర్ 28(జనంసాక్షి)** ముత్తారం మండలం ఓడే డ్ గ్రామం పక్కన ఉన్న మానేరు వాగు నుండి గ్రామానికి వచ్చే మంచినీటి బోరు పైప్‌లైన్‌లో ఏర్పడిన లీకేజీ సమస్యను గ్రామ సర్పంచ్ పోతిపెద్ది కవిత కిషన్ రెడ్డి స్వయంగా పరిశీలించారు.ఆదివారం సమస్య తీవ్రతను గమనించిన వెంటనే సంబంధిత సిబ్బందితో తక్షణమే మరమ్మతులు చేపట్టి సమస్యలు పరిష్కరించారు..ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ,గ్రామ ప్రజలకు నిరంతరంగా స్వచ్ఛమైన తాగునీరు అందించడం ప్రధాన బాధ్యత అని అన్నారు.తాగునీటి సరఫరాలో ఎలాంటి అంతరాయం కలగకుండా సమస్యలు గుర్తించిన వెంటనే పరిష్కరిస్తామని తెలిపారు. పైప్‌లైన్ లీకేజీ కారణంగా నీటి వృథా జరుగుతుండటాన్ని దృష్టిలో ఉంచుకుని వెంటనే చర్యలు తీసుకున్నామని చెప్పారు.సర్పంచ్ ఆదేశాల మేరకు పైప్‌లైన్ మరమ్మతుల పనులను వెంటనే ప్రారంభించగా పనులు పూర్తి చేసి సాధారణ నీటి సరఫరాను పునరుద్ధరిస్తామని సంబంధిత సిబ్బంది తెలిపారు.ఈ కార్యక్రమంలో కారోబార్ తోపాటు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## సింగిరెడ్డిపల్లె గ్రామాభివృద్ధికి పూర్తి సహకారం అందిస్తాం

### మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తిరుపతి యాదవ్



**మంథని, (జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం సింగిరెడ్డిపల్లి గ్రామ సర్పంచ్ జూల యమున శ్రీనివాస్ ఆదివారం మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తోట్ల తిరుపతి యాదవ్ ని, రామగిరి మండల అధ్యక్షులు రొడ్డ బాపు ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా గ్రామ అభివృద్ధి, ప్రజా సంక్షేమ కార్యక్రమాలు, స్థానిక సమస్యల పరిష్కారాలపై విస్తృతంగా చర్చించారు. గ్రామ ప్రజల అవసరాలు, మౌలిక సదుపాయాల అభివృద్ధి, ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి చేరేలా తీసుకోవాల్సిన చర్యలపై సర్పంచ్ తన అభిప్రాయాలను వివరించారు. దీనికి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తోట్ల తిరుపతి యాదవ్ సానుకూల స్పందన తెలుపుతూ.. గ్రామాభివృద్ధికి పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ భేటీ ద్వారా స్థానిక నాయకత్వం మధ్య సమన్వయం మరింత బలపడటం, ప్రజా సమస్యల పరిష్కారానికి వేగం పెరగడం వంటి మంచి ఫలితాలు కనిపించనున్నాయని గ్రామ ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ఇలాంటి సమావేశాలు మరిన్ని జరగాలని గ్రామస్తులు ఆకాంక్షిస్తున్నారు.

# గల్ఫ్ సంక్షేమానికి వెయ్యి కోట్లు కేటాయించాలి



**మేడిపల్లి, డిసెంబర్ 28(జనంసాక్షి):**తెలంగాణ రాష్ట్రానికి చెందిన గల్ఫ్ కార్మికుల సంక్షేమం కోసం 2026%-%27 రాష్ట్ర బడ్జెట్‌లో రూ.1,000 కోట్లు కేటాయించాలని తెలంగాణ గల్ఫ్ వలస కార్మిక సంఘాలు డిమాండ్ చేశాయి. రాష్ట్రానికి చెందిన సుమారు 15 లక్షల మంది కార్మికులు గల్ఫ్ తదితర దేశాల్లో పనిచేస్తూ రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి కీలక పాత్ర పోషిస్తున్నప్పటికీ, గత రెండు సంవత్సరాలుగా వారి సంక్షేమానికి బడ్జెట్‌లో ప్రత్యేక కేటాయింపులు లేవని సంఘాలు ఆవేదన వ్యక్తం చేశాయి.టీపీసీసీ అధ్యక్షుల, ఎమ్మెల్సీ బి. మహేష్ గౌడ్, మంత్రి వాకిటి శ్రీహరి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, ఎమ్మెల్సీలు తక్కల్లపెల్లి రవీందర్ రావు, ఎల్. రమణ, బీజేపీ ఎమ్మెల్యేలు కె. వెంకటరమణ రెడ్డి, ఏలేటి మహేశ్వర్ రెడ్డి, పైడి రాకేష్ రెడ్డి లను ఆదివారం గల్ఫ్ సంఘాల ప్రతినిధులు కలిసి వినతి పత్రాలు సమర్పించారు. గల్ఫ్ సంఘాల ప్రతినిధుల బృందంలో మంద భీంరెడ్డి, ఉమ్మడి మేడిపల్లికి చెందిన సింగిరెడ్డి నరేష్ రెడ్డి, స్వదేశ్ పరికిపండ్ల, తోట ధర్మేంద్ర, రత్నగిరి వంశీ గౌడ్, వి. వసంత్ రెడ్డి, గజ్జెల అశోక్, చిట్ల మధు, తోట రమేష్, గొల్లపెల్లి సత్యం, బుర్ర తిరుపతి, రేణుక సయోల, మోత్కూరి నవీన్ గౌడ్, కొక్కుల నవీన్ నేత, సయ్యద్ మహబూబ్ లున్నారు. ఎన్నారై శాఖకు ప్రత్యేక మంత్రి నియమించడంతో పాటు, సమగ్ర ఎన్నారై పాలసీతో గల్ఫ్ సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని కోరాయి. విదేశాల్లో మృతి చెందిన కార్మికుల కుటుంబాలకు రూ.5 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లింపుల్లో జరుగుతున్న జాప్యాన్ని నివారించేందుకు ప్రత్యేక నిధులు కేటాయించాలని, సింగపూర్, మలేషియా వంటి దేశాల్లో మృతి చెందిన వారికీ ఇదే ప్రయోజనం వర్తింపజేయాలని విజ్ఞప్తి చేశాయి.గల్ఫ్ కార్మికుల పిల్లల విద్య, మానసిక%-%సామాజిక సమస్యలపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని, గురుకుల పాఠశాలల్లో ప్రవేశాలకు స్పష్టమైన మార్గదర్శకాలు విడుదల చేయాలని సూచించాయి. అలాగే 'సీఎం ప్రవాసీ ప్రజావాణి'ను బలోపేతం చేయడం, ప్రత్యేక హెల్ప్‌లైన్ ఏర్పాటు చేయడం, నైపుణ్య శిక్షణ, పునరావాసం, అక్రమ రిక్రూట్మెంట్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని కోరాయి.ప్రతి సంవత్సరం 'ప్రవాసి తెలంగాణ దివస్' నిర్వహించాలని, కేంద్ర విదేశాంగ శాఖ మంత్రిగా సేవలందించిన పి. శివ శంకర్ జన్మదినం ఆగస్టు 10న దీనిని అధికారికంగా జరపాలని కోరారు. అలాగే ప్రవాసుల కోసం పీవీ ప్రవాసీ భవన్ ఏర్పాటు చేయాలని కోరారు. కేంద్ర ప్రభుత్వ స్థాయిలో ప్రవాసి బీమా యోజన విస్తరణ, హైదరాబాద్ లో సౌదీ, కువైట్ కాన్సులేట్ల ఏర్పాటు, వలస కార్మికుల హక్కులను కాపాడేలా కొత్త చట్టంలో మార్పులు చేయాలని కూడా కోరినట్లు సంఘాలు తెలిపాయి.

## మంథనిలో గాంధీ విగ్రహం వద్ద కాంగ్రెస్ నాయకుల నిరసన



**మంథని, (జనంసాక్షి) :** రాష్ట్ర ఐటీ పరిశ్రమల, శాసనసభ వ్యవహారాల మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు మంథని మండల, పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ఆవిర్భవ వేడుకలు పోలీస్ స్టేషన్ సమీపంలోని కాంగ్రెస్ ఆవిర్భవజెండా వద్ద జెండా ఎగరవేసి ఆవిర్భవ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి నాయకులు మండల అధ్యక్షులు ఆయిలి ప్రసాద్, మార్కెట్ కమిటీ చైర్మన్ కుడుదుల వెంకన్న, ప్రచార కమిటీ చైర్మన్ ఓడ్నాల శ్రీనివాస్,సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్,ఎలక్ట్రిసిటీ బోర్డ్ మెంబర్ శశిభూషణ్ కాచే, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రాంబాంట్ల సంతోషిని,వర్కింగ్ ప్రెసిడెంట్ బూడిద శంకర్, మాజీ ఎంపీపీ కొండా శంకర్,ఎస్సీ సెల్ డివిజన్ అధ్యక్షులు మంథని సత్యం మాట్లాడుతూ.. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఉపాధి హామీ చట్టంలో మహాత్మాగాంధీ పేరు తొలగించి 'జీ%-%రామ్ జీ' అని పేరును, ఆ చట్టంలో నిబంధనలు మార్చి, ఆ చట్టాన్ని దాదాపు నిర్వీర్యం చేస్తున్నదన్నారు. రైతు, కార్మిక వ్యతిరేక చట్టాలు తీసుకొచ్చి ఇబ్బందులకు గురి చేస్తున్నదన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచులు, ఉప సర్పంచ్లు,వార్డు సభ్యులు ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, సీనియర్ నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, మహిళా కాంగ్రెస్ నాయకురాలు, కాంగ్రెస్ పార్టీ అభిమానులు పాల్గొన్నారు.

## మండల కేంద్రలలో కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం

**ఉమ్మడి మేడిపల్లి, డిసెంబర్ 28 (జనంసాక్షి):** మేడిపల్లి, బీమరం మండల కేంద్రలలో జెండా ఆవిష్కరణ చేసిన కార్యకర్తలు, ఈ సందర్భంగా మేడిపల్లి మండల కేంద్రం లో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ దేశానికి చేసిన సేవలను ఈ సందర్భంగా గుర్తు చేశారు.దేశ ప్రగతికి కాంగ్రెస్ పార్టీ చేసిన సేవలు తరతరాలకు స్ఫూర్తి అని,స్వాతంత్ర్యం నుంచి సంక్షేమం వరకు దేశ ప్రగతికి కాంగ్రెస్ పార్టీ సేవలు అనిర్వచనీయం అని దేశానికీ స్వాతంత్రం తెచ్చిన పార్టీ తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన పార్టీ అని మండల అధ్యక్షులు రమేష్ రెడ్డి తెలియజేశారు.దేశ స్వాతంత్ర్యానికి పునాది వేసిన పార్టీ, ప్రజాస్వామ్యానికి ప్రాణం పోసిన పార్టీ, కాంగ్రెస్ అని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు..ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి చేపూరి నాగరాజు మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు మేదరి లజర్, కొమురయ్య నరసయ్య నరేష్ లు పాల్గొన్నారు.



## రాపెల్లి రాజయ్య ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం



**ముత్తారం డిసెంబర్ 28(జనంసాక్షి)** పెద్దపెల్లి జిల్లా ముత్తారం మండలం ధర్యాపూర్ గ్రామంలో సర్పంచ్ రాపెల్లి రాజయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి మంచి స్పందన లభించింది. ఆయుర్వే వైద్య బృందం సహకారంతో గ్రామంలో సుమారు 100 మందికి వివిధ రకాల పరీక్షలు ఉచితంగా నిర్వహించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ మితాహారం తినాలని,ఆకుకూరలు, కూరగాయల భోజనం చేయాలని, మద్యం సేవించరాదని, ప్రతీ రోజు యోగా,వ్యాయామం చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వైద్యులు రుచిత, కోటేశ్వరరావు ఉపసర్పంచ్ కలవేన సమ్మక్క, చేరాలు, రాజేందర్, స్వామి తోపాటు తదితరులు పాల్గొన్నారు

## సాలూరలో ఘనంగా :140వ జాతీయ కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం



**బోధన్, డిసెంబర్ 28 ( జనంసాక్షి ) :** సాలూర మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో 140వ జాతీయ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ జెండాను మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మంధర్ని రవి ఆవిష్కరించి, అనంతరం నిరుపేద కాంగ్రెస్ కార్యకర్త అయిన సాలూర మండల కేంద్రానికి చెందిన అక్బర్ అనే కార్యకర్తకు మండల కాంగ్రెస్ నాయకులు అందరు కలిసి వైద్య ఖర్చుల నిమిత్తం 30వేల రూపాయల ఆర్థిక సాయం అందించడం జరిగింది. తరువాత మండల కేంద్రంలోని ప్రధాన కూడలి వద్ద ఉన్న మహాత్మాగాంధీ విగ్రహం ముందు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నుండి జాతిపిత గాంధీజీ పేరును తొలగింపుకు నిరసనగా ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు మంధర్ని రవి, మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు సర్పంచ్ సోక్కం లావణ్య, ఇల్తెపు శంకర్, అల్లే జనార్దన్, అల్లే రమేష్, ఖాజాపూర్ అశోక్, డిస్కో సాయిలు, బుద్దె లక్ష్మణ్, సోక్కం రవి, కుమ్మన్ పల్లి శ్రీనివాస్ రెడ్డి, సాలంపాడ్ పద్మరెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి సాలూర క్యాంపు రమేష్, సాలూర మండల వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం



**కమ్మర్పల్లి28డిసెంబరు( జనంసాక్షి)** మండల కేంద్రంలో భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ 140 వ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ పార్టీ జెండాను ఆవిష్కరిం చారు.ఆయన మాట్లాడుతూ దేశ ప్రజల అభివృద్ధి కోసం హక్కుల కోసం బలహీన వర్గాల కోసం నిరంతరం పనిచేసే పార్టీయే కాంగ్రెస్ పార్టీ అని కొనియాడారు.కేంద్ర ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని రద్దు చేసే ఆలోచనను మానుకోవాలని కోరారు.ఈ పథకాన్ని రద్దు చేసినట్లయితే పేద ప్రజలకు అన్యాయం జరుగుతుందని అన్నారు.ఉపాధి హామీ పథకాన్ని యధావిధిగా కొనసాగిం చాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పాలేపు నర్సయ్య,వైస్ చైర్మన్ సుంకేట బుచ్చన్న కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రవి,జిల్లా నాయకులు తిప్పిరెడ్డి శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు రెడ్డబోయిన నరేందర్,కాంగ్రెస్ పార్టీ నాయకులు నాగరాజ్,గణేష్,అజారుద్దీన్, తదితరులు పాల్గొన్నారు.

## బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షున్ని కలిసిన పేరపల్లి గొల్లపల్లి సర్పంచ్ లు



**మంథని, (జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండలంలోని గొల్లపల్లి సర్పంచ్ షీలా రపు మల్లయ్య, పేరపల్లి సర్పంచ్ బొంగోని సద య్య గౌడ్ లు ఆదివారం మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్ ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. అనంతరం నూతనంగా సర్పంచులుగా ఎన్నికైన వారిని సైతం తిరుపతి యాదవ్ శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్ర మంలో కమాన్ పూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎస్.ఎస్. అన్వర్, మండల కాంగ్రెస్ నాయకులు అంబీరు తదితరులు ఉన్నారు.

## ఎడపల్లి సర్పంచును సన్మానించిన ఎంపీ అరవింద్ ధర్మపురి

**ఎడపల్లి, డిసెంబర్ 28 ( జనంసాక్షి ) :** నిజామాబాద్ జిల్లా కేంద్రంలో ఆదివారం అమృత గార్డెన్ లో బీజేపీ సర్పంచ్ ల ఆత్మీయ సన్మాన కార్యక్రమంలో భాగంగా ఎడపల్లి సర్పంచ్ కందగట్ల రాంచందర్ ను ఇందూర్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్ ఘనంగా సన్మాని ంచారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు దినేష్ కులాచారి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేడపాటి ప్రకాష్ రెడ్డి, వడ్డీ మహాన్ రెడ్డి, వివిధ గ్రామాల సర్పంచులు బిజెపి నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.



## ఘనంగా కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**ముత్తారం డిసెంబర్ 28(జనంసాక్షి)** మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ 141 వ వార్షికో త్సవాన్ని తెలంగాణ రాష్ట్ర ఐటి పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు ఆదివారం ముత్తారం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్య పోరాటం నుంచి నేటి వరకు ప్రజాస్వామ్య విలువలు,సామాజిక న్యాయం, పేదల సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ నిరంతరం కృషి చేస్తోందని, ప్రజల ఆశలు,ఆకాంక్షలకు అనుగుణంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తూ రాష్ట్ర అభివృద్ధికి బాటలు వేస్తోందని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ బోల్నేని బచ్చం రావు,గ్రామ వార్డుసభ్యులు కుక్కల చంద్రమౌళి,మేధారి శేఖర్, మాజీ సర్పంచ్లు తోపాటు తదితరులు పాల్గొన్నారు

## జస్టిస్ మూమెంట్ ఆఫ్ ఇండియా ప్రతినిధుల బృందం పర్యటన




**గంభీరావుపేట డిసెంబర్ 28 (జనం సాక్షి):**డబ్బు మద్యం ప్రలోభాలు ఒత్తిడిలకు బెదిరింపులకు మభ్యపెట్టడం వంటి వాటికి లొంగ కుండా నిజాయితీగా నిజమైన నాయకత్వమును ఎంపిక చేసుకున్న గంభీరావుపేట ఓటర్లు భారతదేశానికి ఆదర్శమని జేఎంఐ బృందం ఆదివారం రోజు అభినందించారు. మూడు దశాబ్దాల కాలంగా ప్రజలకు సన్నిహితంగా ఉంటూ ప్రజాభిమానాన్ని చురగుని ప్రజలకు సేవలు అందించగా యువతకు స్ఫూర్తిగా నిలుస్తుందని అన్నారు. డబ్బు లేకుండా ఎన్నికలు జరపవచ్చని గంభీరావుపేట ప్రజలు నిరూపించారని తెలిపారు ఇట్టి కార్యక్రమంలో జేఎంఐసభ్యులు కన్నారపు పరశురాములు ,కలాలు నరేందర్ చాతరాజుయాదగిరిమల్లికార్జున్ పాల్గొన్నారు

### మంత్రి శ్రీధర్ బాబు చిత్రపటానికి పాలాభిషేకం

**మంథని, (జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా మంథని మండలం మల్లేపల్లి నుండి కన్నాల వరకు లింక్ రోడ్ నిర్మాణానికి 1.82 కోట్లు నిధులు మంజూరు చేసినందుకు రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ ఆదివారం మల్లేపల్లి గ్రామంలో కాంగ్రెస్ నాయకులు మంత్రి శ్రీధర్ బాబు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమం లో మల్లేపల్లి గ్రామ సర్పంచ్ లక్కాకుల సత్యనారాయణ , ఉప సర్పంచ్ ఎరుకల రాయమల్లు, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ పెండ్రి రమసురేష్ రెడ్డి ,మాజీ సర్పంచ్ ఎరుకల శశికళమధు ,గ్రామ శాఖ అధ్యక్షులు ముస్కుల రాజిరెడ్డి , తాళ్లపెల్లి మొగిలి ,వార్డు సభ్యులుకాంగ్రెస్ పార్టీనాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సుందిళ్ల గ్రామాన్ని అభివృద్ధి చేయడమే నా ప్రధాన లక్ష్యం
### సుందిల్ల గ్రామ సర్పంచ్ ముస్కుల నరేందర్ రెడ్డి



**రామగిరి, (జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం సుందిల్ల గ్రామంలో నూతనంగా ఎన్నికైన గ్రామ సర్పంచ్ ముస్కుల నరేందర్ రెడ్డి,ఉప సర్పంచ్ జనగామ సదానందం,వార్డు సభ్యులకు కమాన్ పూర్ సింగిల్ విండో తాజా మాజీ డైరెక్టర్ జనగామ తార రామస్వామి శాలువా తో నూతన పాలక వర్గాన్ని ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ... నన్ను ఆదరించి నామీద నమ్మకంతో గెలిపించినందుకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. అలాగే సుందిల్ల గ్రామంలో ఉంటూ ఎల్లవేళలా వారితో మమేకమై ఏ సమస్య వచ్చినా పరిష్కారం కోసం ఎల్లవేళల కృషి చేస్తానని ఆయన అన్నారు.ఇచ్చిన హామీలు తప్పకుండా నెరవేరుస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో జనగామ రామస్వామి కుటుంబ సభ్యులు,కాంగ్రెస్ పార్టీ వివిధ విభాగాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## గ్రామ అభివృద్ధిలో సర్పంచ్, పాలకవర్గం పాత్ర కీలకం
### బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు రేగుంట దేవేందర్



**కమ్మర్పల్లి28డిసెంబరు(జనంసాక్షి)** నూతనంగా ఎన్నికైన గ్రామ సర్పంచ్ లను ఆదివారం రోజున శాలువాతో ఘనంగా సత్కరించిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు ,పార్టీ మండల అధ్యక్షుడు రేగుంట దేవేందర్ ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ గ్రామ అభివృద్ధిలో సర్పంచ్ , పాలకవర్గం పాత్ర కీలకమైందని గ్రామ ప్రజలు నమ్మకంతో గెలిపించిన సర్పం చులు ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందించాలని సూచించారు. గ్రామల అభివృద్ధిలో బాల్కొండ ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కమ్మర్పల్లి సర్పంచ్, ఉప సర్పంచ్ కొత్తపల్లి హారిక అశోక్, చౌటుపల్లి సర్పంచ్ మహబూబ్ నూతన సర్పంచులు మాజీ సర్పంచ్ గడ్డం స్వామి,ఏనుగు రాజేశ్వర్,బద్దం చిన్నారెడ్డి బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు కోడికంటి నరేందర్,యూత్ అధ్యక్షుడు కొత్తపల్లి రఘు,మాజీ ఎంపిటిసి సుధాకర్,శీను, మహేష్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా140వ జాతీయ కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం



**ఎడపల్లి, డిసెంబర్ 28 ( జనంసాక్షి ) :** ఎడపల్లి మండల కేంద్రంలో ఎడపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రత్నాకర్ రెడ్డి ఆధ్వర్యంలో 140వ జాతీయ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని ప్రధాన కూడలి వద్ద ఉన్న మహాత్మాగాంధీ విగ్రహం ముందు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నుండి జాతిపిత గాంధీజీ పేరును తొలగింపుకు నిరసనగా ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఎడపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రత్నాకర్ రెడ్డి, మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు శంకర్ నాయుడు, బండారి హబీబ్, ప్రసాద్, బొబ్బిలి శ్రీనివాస్, సున్నపు ఒడ్డెన్న, బుద్ద పోశెట్టి, జెసిబి ప్రతాప్ రెడ్డి, గంగా శేఖర్, మండల వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మన్ కీ బాత్ ను వీక్షించిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు



**బోధన్, డిసెంబర్ 28 ( జనంసాక్షి ) :** బిజెపి రాష్ట్ర కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షులు రాంచందర్ రావుతో కలిసి ఆదివారం "మన్ కి బాత్ "కార్యక్రమాన్ని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అడ్లూరి శ్రీనివాస్ వీక్షిం చారు. ఈ మేరకు పార్టీ ఆదేశాల మేరకు మన్ కీ బాత్ లో చేపట్టాల్సిన కార్యక్రమాలను అమలును పరిశీలించారు.

# కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ వేడుకలు



ముస్తాబాద్ డిసెంబర్ 28 (జనం సాక్షి) ముస్తాబాద్ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏళ్ళ బాల్ రెడ్డి ఆధ్వర్యం లో జాతీయ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావం పురస్కరించుకొని పార్టీ జెండాను ఎగరవేసి వేడుకలు నిర్వహించడం జరిగింది. మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఏళ్ళ బాల్ రెడ్డిమాట్లాడుతూ,1885 డిసెంబరు 28 న స్థాపితమైన ఈ పార్టీ ఆసియా, ఆఫ్రికాల్లో విస్తరించిన బ్రిటిష సామ్రాజ్యంలో ఉద్భవించిన తొట్టతొలి ఆధునిక జాతీయవాద పార్టీ. 1920లనుండిమహాత్మాగాంధీనాయకత్వంలోకాంగ్రెసుపార్టీభారతస్వాతంత్ర్యోద్యమంలో అగ్రభాగాన నిలిచి పోరాడింది.భారతదేశ ఖ్యాతిని నలుమూలల వ్యాపింపజేసి దేశం అభివృద్ధి పథంలో నడవడానికి కాంగ్రెస్ పార్టీ ఎంతో దోహం చేసింది.ఎంతోమంది మేధావులను విద్యావంతులను ఈ దేశ ప్రధానులుగా రాష్ట్ర ముఖ్యమంత్రులుగా అందించిన ఘనమైన చరిత్ర కాంగ్రెస్ పార్టీది కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఈ దేశ ఆర్థిక రంగం రైతు సంస్కరణ చట్టాలు విద్యా హక్కు చట్టాలు, ఉపాధి హామీ చట్టాలు, ఎన్నో ఉపాధి సంస్కరణలు ఈ దేశానికి అందించడం జరిగింది.రాహుల్ గాంధీ గారు ప్రధాని అయేంతవరకు ప్రతి కాంగ్రెస్ పార్టీ కార్యకర్త పోరాడాలనిపిలుపునివ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,మార్కెట్ కమిటీ నాయకులు,నూతన సర్పంచులు, డైరెక్టర్లు మండల కమిటీ నాయకులు,యూత్ కమిటీ నాయకులు,గ్రామ శాఖ అధ్యక్షులు, మాజీ ప్రజా ప్రతినిధులు ,సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ముంబాయి తెలుగు సేనా అధ్యక్షులు గా కూరపాటి నరేష్



ముస్తాబాద్ డిసెంబర్ 28( జనం సాక్షి)ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రస్తుత రాజన్న సిరిసిల్ల జిల్లా గంబీరావుపేట మండలం లింగన్న పేట గ్రామ వాస్తవ్యులు శ్రీ కూరపాటి నరేష్ శివసేనా (అధి కార శిందే గ్రూపు ) ముంబాయి తెలుగు సేనా అధ్యక్షులు గా ఎన్నిక కావడం అభినందనీయం అని బహుజన సాహిత్య అకాడమీ మహారాష్ట్ర శాఖ అధ్యక్షులు నాగెల్ల దేవానంద్ ఒక ప్రకటనలో తెలిపారు.ఒక నిరుపేద పద్మశాలి కుటుంబానికి చెందిన కూరపాటి నరేష్ తల్లి తండ్రులు చాలా సంవత్సరాల క్రితమే ముంబాయి వలస వెళ్లారు. మిల్లు కార్మికునిగా తండ్రి బీడి కార్మికురాలుగా తల్లి వారి జీవితాన్ని కొనసాగించారు. నరేష్ ముంబాయిలోనే జన్మించి పెద్దవాడై ముంబాయి లోనే విద్యాభ్యాసం ప్రారంభించి ఉన్నత చదువులు చదివి చిన్ననాటి నుండే సామాజిక రంగంలో చురుకుగా పాల్గొనేవారు. ముంబాయిలోని వర్లి ప్రధాన కేంద్రంగా మానవ వాత్సల్య ఫౌండేషన్ అనే స్వచ్ఛంద సంస్థ ను స్థాపించి తమ సంస్థ ద్వారా ఎందరికో మేలు జరిగేలా చేసాడు. ముఖ్యంగా పేద పిల్లల స్కూలు , కాలేజీలో ఫీజు లు కట్టడంలో , పేదవారికి హాస్పిటల్ లో ఆర్థికంగా ఆదుకొని ముంబాయిలో తనదైన ముద్రవేసుకున్నాడు. ఈ సందర్భంగా తెలుగు ప్రజలు హర్షం వ్యక్తం చేసారు. ముంబాయిలో ఎంతోమంది హేమా హేమీలు అయిన తెలుగు ప్రముఖులు ఎందరో ఉన్నారు. అయినా ఒక బహుజన పద్మశాలి బిడ్డ ఈ ఘనతను సాధించిన సందర్భంగా తమ హర్షాన్ని వ్యక్తం చేస్తూ బహుజన సాహిత్య అకాడమీ మహారాష్ట్ర శాఖ తరపున శుభాకాంక్షలు అందిస్తున్నామని రాజకీయంగా ఒక బలమైన నాయకునిగా ఎదగాలని తెలుగువారితో పాటు మహారాష్ట్ర లో తమ సేవలను ఈ సంధర్భంగా బహుజన సాహిత్య అకాడమీ మహారాష్ట్ర శాఖ నాగెల్ల దేవానంద్ కోరారు.

## మహాత్మ గాంధీ ఫోటో తో కళ్ళకు నల్ల బ్రాడ్జి కట్టుకొని నిరసన తెలిపిన కాంగ్రెస్ నాయకులు

ముస్తాబాద్ డిసెంబర్ 28 (జనం సాక్షి)ఏఐసీసీ తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ పిలుపుమేరకు మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పేరును మార్చడాన్ని నిరసిస్తూ బిజెపి ప్రభుత్వం,నరేంద్ర మోడీ డౌన్ డౌన్ అంటూ ముస్తాబాద్ మండల కేంద్రంలోని రాజీవ్ గాంధీ విగ్రహం దగ్గర మహాత్ముని చిత్రపటాలతో నిరసన తెలిపిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏళ్ళ బాల్ రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పేరు మార్చడం అంటే దేశ ఐకమత్యాన్ని దెబ్బతీయడం కోసం, బీజేపీంప్రభుత్వ కుట్ర పూరితంగా వ్యవహరించడం, మహాత్మా గాంధీ గారిని అవమానించడం సరియైనది కాదంటూ.మళ్ళీ మహాత్ముడు పేరు పెట్టేంత వరకు పోరాటం చేస్తామని హెచ్చరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



# సిరికొండలో ఘనంగా మన్ కీ బాత్ కార్యక్రమం

**ముఖ్య అతిథిగా కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు బస్వా లక్ష్మీనర్సయ్య**



కథలాపూర్, డిసెంబర్ 28,(జనం సాక్షి) వేములవాడ నియోజకవర్గం కథలాపూర్ మండలం సిరికొండ గ్రామంలో బిజెపి కిషన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు కోడిపల్లి గోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రధానమంత్రి మన్ కీ బాత్ 129 వ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కిషన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు బస్వా లక్ష్మీ నర్సయ్య,రాజన్న సిరిసిల్ల జిల్లా బిజెపి అధ్యక్షుడు రెడ్డ బోయిన గోపి హాజరయ్యారు.ఈ సందర్భంగా మున్నూరు కాపు సంఘం ఫంక్షన్ హాల్ లో కార్యక్రమానికి హాజరైన అతిథులకు బిజెపి మండల అధ్యక్షుడు మల్యాల మారుతి రైతు కండువాతో సత్కరించారు ఆ తర్వాత అందరు వీక్షించేలా ఎల్ఈడి స్క్రీన్ తో కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.మన్ కీ బాత్ 129 వ కార్యక్రమంలో భాగంగా దేశ ప్రజల్ని ఉద్దేశించి ప్రధాని మోదీ మాట్లాడారు ఈ ఏడాది భారత్ ఎన్నో ఘన విజయాలు సాధించిందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. 'ఆపరేషన్ సిందూర్' ప్రతి భారతీయుడికి గర్వకారణంగా నిలిచిందని,నేటి భారత్ తన భద్రత విషయంలో రాజీ పడబోదని ప్రపంచానికి స్పష్టం చేసిందని పేర్కొన్నారు.ఈ ఏడాది ప్రారంభంలో మహా కుంభమేళాకు కోట్లాదిమంది తరలివచ్చారని,ఆ సంఖ్యను చూసి ప్రపంచం ఆశ్చర్యపోయిందని పేర్కొన్నారు.దేశ ప్రజలు స్వదేశీ ఉత్పత్తుల పట్ల కూడా గొప్ప ఉత్సాహాన్ని చూపించారని చెప్పారు. అంతరిక్షయానంతో శుభాంశు శుక్లా దేశకీర్తిని మరింత పెంచారని కొనియాడారు. యువశక్తే భారత ప్రధాన బలమని స్టార్టప్,అగ్రికల్చర్,ఫిట్‌నెస్ అంశాల్లో యువత ఆవిష్కరణలు బాగున్నాయని ప్రపంచవ్యాప్తంగా వస్తున్న సరికొత్త టెక్నాలజీ, ఆవిష్కరణలను అందిపుచ్చుకోవాలని మోదీ సూచించారు.క్రీడల్లో భారత్ ఈ ఏడాది మంచి విజయాలు సాధించినట్లు తెలిపారు.పురుషుల క్రికెట్ జట్టు ఐసీసీ ఛాంపియన్ ట్రోఫీ,మహిళల క్రికెట్ జట్టు మొదటి సారీ ప్రపంచ కప్ ను కైవసం చేసుకుందని భారతీయ ఆడబిడ్డలు ఉమెన్స్ బ్లైండ్ టీ ట్వంటీ ప్రపంచ కప్ గెలుచుకుని చరిత్రను లిఖించారని పారా అథ్లెట్స్ ప్రపంచ ఛాంపియన్ లో ఎన్నో పథకాలను గెలుపొందారని అన్నారు.నూతన సంకల్పం,లక్ష్యాలతో 2026 లోకి వెళ్తున్నట్లు ప్రధాని మోదీ చెప్పారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బిజెపి కిషన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు బస్వా లక్ష్మీ నర్సయ్య మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన సర్పంచులకు శుభాకాంక్షలు తెలియజేశారు రైతుల పక్షపాతి కేవలం భాజపా మాత్రమేనని,గ్రామాల అభివృద్ధి,రాష్ట్ర అభివృద్ధి దేశాభివృద్ధి కేవలం భాజపా తోనే సాధ్యమని పేర్కొన్నారు.కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు కోడిపల్లి గోపాల్ రెడ్డి మాట్లాడుతూ నరేంద్ర మోదీ యుగ పురుషుడని,రైతులు,విద్యార్థులు,దేశ ప్రజల కోసం దేశ అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమించే నాయకుడు అసాధ్యాన్ని సుసాధ్యం చేసే మన భారత ప్రధాని నరేంద్ర మోడీ అని.మన్ కీ బాత్ కార్యక్రమం ద్వారా భారత ప్రతి పౌరుడికి మన దేశాన్ని అభివృద్ధి చేసిన గొప్పతనాన్ని,దేశాభివృద్ధిని,ఔన్నత్యాన్ని చెప్పడం ద్వారా సగటు భారతీయుడు కలలను నెరవేర్చారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు బస్వా లక్ష్మీ నర్సయ్య,రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి,కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు కొడిపెల్లి గోపాల్ రెడ్డి,బీజేపీ మండల అధ్యక్షులు మల్యాల మారుతి,జిల్లా ప్రధాన కార్యదర్శి సిరికొండ శ్రీనివాస్,కోపరేటివ్ సెల్ రాష్ట్ర కన్వీనర్ మోతె గంగారెడ్డి,జిల్లా ఉపాధ్యక్షులు రాచమడుగు వెంకటేశ్వర్రావు,మాజీ మండల్ అధ్యక్షులు కంటే సత్యనారాయణ ,బిజెపి సీనియర్ బద్రి సత్యం,ఎడమల వినోద్ రెడ్డి,బండ అంజయ్య,పెంట నరసయ్య,తెడ్డు గంగాధర్,వద్దాటి సునీల్,కాసోజీ ప్రతాప్,కథలాపూర్ మహేష్,నరెడ్ల రవి,ఆరే శివ,సర్పంచులు ధర్మపురి స్వప్న-జెలందర్,గుంటుక మనోహర్,మల్యాల రమేష్, చింధం సుధాకర్,ప్రసాద్,జలపతి రెడ్డి,ఎస్ ఎనెడ్ డ్డి,ప్రమోద్ ,వీరేందర్, మహేష్,సాయి రైతులు,నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# హన్మకొండలో జనవరి 11న లక్ష మందితో ఓసీల సింహగర్జన సభ

**'ఓసీల సింహగర్జన సమరభేరిని' విజయవంతం చేయాలి-పోలాడి రామారావు**



హుజూరాబాద్, డిసెంబర్ 28 (జనం సాక్షి) : జనవరి 11న హన్మకొండలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీ మైదానంలో నిర్వహించ తలపెట్టిన 'ఓసీల సింహగర్జన సమరభేరిని' విజయవంతం చేయాలని ఓసీ సామాజిక సంక్షేమ సంఘాల సమాఖ్య జాతీయ అధ్యక్షుడు పోలాడి రామారావు, రాష్ట్ర ఐకాస నాయకులు చందుపట్ల నర్సింహారెడ్డి, గూడూరి స్వామిరెడ్డి, పొరెడ్డి శంతన్?రెడ్డిలు కోరారు. ఆదివారం పట్టణంలోని సిటీ సెంట్రల్ కన్వెన్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన సన్నాహక సమావేశంలో ఓసీల సింహగర్జన సమరభేరి సభకు సంబంధించిన గోడ పత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ఓసీలందరూ ఐకమత్యంతో ఉంటేనే తమ హక్కులు కాపాడుకోగలమని అన్నారు. సంవత్సరాల తరబడి పోరాడి సాధించుకున్న 10శాతం ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లపై రాజకీయ పబ్బం గడుపుకోవడం కోసం కొన్ని దుష్ట శక్తులు కుట్ర పన్నేందుకు అసత్య ప్రచారాలు చేస్తున్నాయని మండిపడ్డారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ల పటిష్ట అమలుకు జాతీయ రాష్ట్ర స్థాయిలో చట్ట బద్ధత గల ప్రత్యేక ఓసీ కమిషన్ ఏర్పాటు చేయాలని, ఓసీ విద్యార్థులకు టెట్ రాత పరీక్ష అర్హత మార్కులను 90 నుంచి 70కి తగ్గించాలని, ఈడబ్ల్యూఎస్ అభ్యర్థులకు విద్య, ఉద్యోగ పోటీ పరీక్షలలో వయో పరిమితిని పెంచాలని డిమాండ్ చేశారు. ఈడబ్ల్యూఎస్ సర్టిఫికెట్ జారీకి ఎలాంటి షరతులు లేకుండా ఐదేళ్ల కాలపరిమితి కలిగి ఉండేలా చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. పలు డిమాండ్లను సాధించుకోవడం కోసం జనవరి నెల 11న లక్ష మంది ఓసీ సామాజిక వర్గీయులతో రాష్ట్ర స్థాయి ఓసీల సింహగర్జన సభను హన్మకొండలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీ మైదానంలో నిర్వహిస్తున్నామని, పార్టీలకతీతంగా రెడ్డి, వైశ్య, వెలమ, బ్రాహ్మణ, కమ్మ, మార్వాడీలందరూ తరలివచ్చి విజయవంతం చేయాలని పోలాడి రామారావు, ఐకాస నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ గందె రాధిక శ్రీనివాస్, మూగల రాజిరెడ్డి, క్యాస ఉపేందర్, పొరెడ్డి కిషన్ రెడ్డి, గోలి సరోజన, గూడూరి స్వామి రెడ్డి,ఎనుగు మహిపాల్ రెడ్డి, కొన్నే సమ్మిరెడ్డి, ఉమ్మెంతల శ్యాం సుందర్ రెడ్డి, సారబుడ్ల రాజి రెడ్డి, ఈదులకంటి దేవేందర్ రెడ్డి, దోమకుంట్ల దేవేందర్ రెడ్డి, గూడూరి చైతన్య రెడ్డి, గూడూరి మల్లారెడ్డి, బోయినపల్లి దేవేందర్ రావు ల తో పాటు ఓసి సామాజిక వర్గాల నాయకులు పాల్గొన్నారు.

## దేశంలో ఆర్థిక సంస్కరణలను అందించిన పార్టీ కాంగ్రెస్ పార్టీ



**హుజురాబాద్, డిసెంబర్ 28 (జనం సాక్షి) :**దేశంలో అనేక సంస్కరణలను తీసుకొచ్చి,దేశానికి స్వాతంత్ర్యం కోసం,తెలంగాణ రాష్ట్రానికి ఇచ్చిన మాట ప్రకారం ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాకారాన్ని నిజం చేసిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు.ఆదివారం హుజురాబాద్ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో,మండల పరిధిలోని శాలపల్లిలో కాంగ్రెస్ పార్టీ 141వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా పార్టీ జెండాను ఎగరవేశారు.అనంతరం ప్రణవ్ మాట్లాడుతూ... దేశ అభివృద్ధిలో కాంగ్రెస్ పార్టీ క్రియాశీలకంగా పని చేసిందని,అదే స్ఫూర్తితో రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన తరువాత సీఎం రేవంత్ రెడ్డి హయంలో సంక్షేమ అభివృద్ధి విషయంలో దేశంలోనే తెలంగాణ రైజింగ్ పేరుతో నెంబర్ వన్ రాష్ట్రంగా నిలుస్తుందని అన్నారు.ఇప్పటికే గత రెండేళ్లుగా తెలంగాణ రాష్ట్రంలో పార్టీ,ప్రభుత్వం ముందుకు వెళ్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ప్రణవ్పరిస్థితి బాగోలేక ఆసుపత్రులపాలైన వారికి కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు.ఆదివారం హుజూరాబాద్ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో హుజూరాబాద్ జమ్మికుంట వీణవంక ఇల్లందకుంట మండల,పట్టణ పరిధిలోని 73 మంది లబ్ధిదారులకు 25లక్షల విలువ చేసే చెక్కులను పంపిణీ చేశారు.చెక్కులు తీసుకున్న వారు వెంటనే బ్యాంకులో డిపాజిట్ చేసుకోవాలని లబ్ధిదారులను కోరారు.ఈ కార్యక్రమంలో అన్ని మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పథకంలో మహాత్మా గాంధీ పేరును తొలగించడం పట్ల కాంగ్రెస్ నిరసన



**బోయిన్ పల్లి డిసెంబర్ 28 (జనం సాక్షి)**రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు వన్నెల రమణారెడ్డి ఆధ్వర్యంలో ఉపాధి హామీ పథకంలో మహాత్మా గాంధీ పేరును తొలగించడం పట్ల పార్టీ ఆదేశాల మేరకు కాంగ్రెస్ మండల నాయకులు ఆదివారం మహాత్మా గాంధీ చిత్రపటాలను పట్టుకొని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మహాత్మా గాంధీ పేరు తొలగింపు స్వతంత్ర సమరయోధుల పేర్లు మనుగడ లేకుండా చేయాలని కేంద్ర ప్రభుత్వం కుట్ర చేస్తుందన్నారు. ఉపాధి హామీ పథకం లో గతంలో ఉన్న 90 శాతం కేంద్ర ప్రభుత్వం 10% రాష్ట్రప్రభుత్వం వాటా ఉంటే ఇప్పుడు దానిని 60 శాతం కేంద్ర ప్రభుత్వం నలబై 40 శాతం రాష్ట్ర ప్రభుత్వం గా మార్చి ఈ పథకాన్ని నిర్వీర్యం చేయడానికి ప్రయత్నిస్తుంది. దీనిని కాంగ్రెస్ మండల శాఖ ఖండిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ బోయిని ఎల్లేష్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వన్నెల రమణారెడ్డి, మాజి డిసిఎంఎస్ చైర్మన్ ముదిగంటి సురేందర్ రెడ్డి, సెస్ డైరెక్టర్ కోట్టపల్లి సుధాకర్, ఏ ఎం సి వైస్ చైర్మన్ నిమ్మ వినోద్ రెడ్డి,మాజీ జెడ్పిటిసి పులి లక్ష్మీపతి గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బీమ్ రెడ్డి మహేశ్వర్ రెడ్డి, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు కౌడగాని వెంకటేష్,నూతన సర్పంచ్ లు నల్లమోహన్,ఏనుగుల కనకయ్య,ఇల్లందుల రాజేశం,జంగం అంజయ్య,సుద్దాల మధు,గంగాధర లక్ష్మణ్,గంగయ్య,, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## గ్రీన్ ఇండియా ఛాలెంజ్ హరిత సేన జగిత్యాల జిల్లా అధ్యక్షుడిగా గోపి



**మేడిపల్లి, డిసెంబర్ 28(జనంసాక్షి)** గ్రీన్ ఇండియా ఛాలెంజ్ జగిత్యాల జిల్లా అధ్యక్షుడిగకట్లకుంట గ్రామానికి చెందిన చెన్నమాధవ్ గోపిరాజ్ ఎన్నికైనట్లు తెలియజేశారు.రాష్ట్ర కోఆర్డినేటర్ కమల్ గౌడ్ గారి ద్వారా ఈ నియామకం జరిగిందనిఈ సందర్భంగా జోగినిపల్లి సంతోష్ కుమార్, రాఘవులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.గ్రీన్ ఇండియా ఛాలెంజ్లో భాగంగా మేడిపల్లి శివాలయం ఆవరణలో మొక్కలు నాటారు. గ్రీన్ ఇండియా ఛాలెంజ్ టీమ్ రాష్ట్ర సభ్యులు కమల్ గౌడ్ మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణ లక్ష్యంతో ప్రారంభమైన గ్రీన్ ఇండియా ఛాలెంజ్ గత 8 సంవత్సరాలుగా రాష్ట్రవ్యాప్తంగా విజయవంతంగా కొనసాగుతుందని తెలిపారు. ప్రతి జిల్లా, నియోజకవర్గం, మండలాల వారిగా హరిత సేన విస్తరించి పనిచేస్తోందని వివరించారు.సామాన్య ప్రజల నుంచి సెలబ్రిటీ ల వరకు ప్రతి ఒక్కరూ ఈ ఉద్యమంలో భాగస్వాములై కోట్ల సంఖ్యలో మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామంలో నూతన హరిత సేన కమిటీని ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమం ద్వారా గ్రామంలో పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంపొందించి, హరిత పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా ముందుకు రావాలని నాయకులు కోరారు.ఈ కార్యక్రమంలో మేడిపల్లి గ్రామ సర్పంచ్ మకిలి దాస్, ఉప సర్పంచ్ తోపారపు అర్జున్, గ్రామ వార్డు సభ్యులు నూతన కమిటీ సభ్యులుగా చిన్న మాధవ్, గోపి రాజ్, అబ్దుల్ మజీద్, అబ్దుల్ రహీమ్, బుయ్య నందు, శ్రీపతి సంజీవ్, రిటైర్డ్ ఆర్మీ ప్రకాష్, గ్రామ కో-ఆప్షన్ సభ్యులు ఆన్సర్,ఎండీ కరీం,రిజ్వాన్ ఆలయ పూజారి తదితరులు పాల్గొన్నారు.

## మంథనిలో ట్రాన్స్ఫార్మర్ దొంగలు

### పగలగొట్టి అందులోని కాఫర్ వైరు చోరీ



**మంథని, (జనంసాక్షి) :** రెండు విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్లు పగలగొట్టి అందులోని విలువైన కాపర్ వైర్ ను దొంగలు ఎట్టుకెళ్లిన సంఘటన పెద్దపల్లి జిల్లా మంథనిలో చోటు చేసుకుంది. మంథనిలో రోజు రోజుకి దొంగలు రెచ్చి పోతున్నారు. మంథని పట్టణం శివారులోని అయ్యగారి చెరువు కట్ట సమీప ప్రాంతంలో రెండు విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ల ను దొంగలు పగలగొట్టి అందులోని కాఫర్ వైరును శనివారం అర్ధరాత్రి చోరీ గురైనట్లు రైతులు తెలిపారు. వెంటనే రైతులు విద్యుత్ శాఖ అధికారులు సమాచారం ఇచ్చారు. అధికారులు అక్కడ పరిశీలించి రెండు ట్రాన్స్ ఫార్మర్లు పగలగొట్టి కాపర్ వైరు ఎత్తుకెళ్లినట్లు అధికారులు నిర్ధారించారు. ఈ సంఘటన పై విద్యుత్ శాఖ అధికారులు మంథని పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ట్రాన్స్ ఫార్మర్ల విలువ సుమారు రూ. 1 లక్షకు పైగా ఉంటుందని అధికారులు తెలిపారు. దీంతో మంథని పట్టణంలో ప్రజలు ఒక్కసారిగా ఆందోళన చెందారు. ఈ సంఘటనపై పోలీస్ అధికారులు కఠిన చర్య లు తీసుకోవాలని రైతులు, ప్రజలు, పలువురు డిమాండ్ చేస్తున్నారు.

## ఓసి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సర్పంచ్లకు ఘన సన్మానం

### గ్రామాల అభివృద్ధిలో ఆదర్శంగా నిలవాలని పిలుపు



**చిగురుమామిడి డిసెంబర్ 28(జనంసాక్షి):**ఓసి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో కరీంనగర్ జిల్లా కేంద్రంలో ఆదివారం చిగురుమామిడి మండలంలోని ఏడు గ్రామాల్లో ఇటీవల సర్పంచులుగా గెలుపొందిన రెడ్డి కమ్యూనిటీకి చెందిన సర్పంచ్ లను శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు.మండలంలోని లంబాడిపల్లి సర్పంచ్ కాటం సంపత్ రెడ్డిని,సీతారాంపూర్ సర్పంచ్ గోగురి లక్ష్మీ మురహరి డ్డిని,సుందరగిరి సర్పంచ్ జంగా శిరీష వెంకటరమణారెడ్డిని,రామంచ సర్పంచ్ ఒంటెల కిషన్ రెడ్డిని, గుణుకులపల్లి సర్పంచ్ గునుకుల మధుసూదన్ రెడ్డిని,పీచుపల్లి సర్పంచ్ పీచు సత్యనారాయణ రెడ్డిని,ఓగులాపూర్ సర్పంచ్ గడ్డం రమాదేవి శ్రీనివాస్ రెడ్డిని ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై శాలువాలు కప్పి ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామాలను అభివృద్ధి చేయటంలో ఆదర్శంగా నిలవాలని పిలుపునిచ్చారు.ప్రజలకు అందుబాటులో ఉంటూ నాణ్యమైన సేవలు అందించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో రెడ్డి సంఘం నాయకులు సుదర్శన్ రెడ్డి,చిగురుమామిడి తాజామాజీ వైస్ఎంపీపీ బేతి రాజిరెడ్డి,రెడ్డి సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు పోటు మల్లారెడ్డి,లంబాడి పల్లె రెడ్డి సంఘం అధ్యక్షుడు పింగిలి సంపత్రెడ్డి, ఎద్ద ఎత్తున పాల్గొన్నారు.

## కొత్తపల్లి గంగపుత్ర నూతన సంఘ భవనం ప్రారంభోత్సవం

**గంభీరావుపేట డిసెంబర్ 28(జనం సాక్షి):**రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం కొత్తపెల్లి గ్రామంలో ఆదివారం రోజు గంగపుత్ర సంఘ భవనం గంగపుత్ర అధ్యక్షులు కాశవేణి దేవయ్య, కొత్తపల్లి సర్పంచ్ బాలరాజు గౌడ్ గౌటి గణేష్, చేతుల మీదుగా, ప్రారంభోత్సవం నిర్వహించారు వారు మాట్లాడుతూ సంగం ఐకమత్యంగా ఉండాలని, మనం అన్ని రంగాల్లో గంగపుత్రులు ఎదగాలని, అని తెలిపారు, ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బాలరాజ గౌడ్ గంగపుత్ర రాష్ట్ర జేఏసీ అధ్యక్షులు గణేష్ గంగపుత్ర సంఘ అధ్యక్షులు కాశవేణి దేవయ్య,ఉపాధ్యక్షులు నరసయ్య ప్రధాన కార్యదర్శి శంకర్ సభ్యులు పాల్గొన్నారు



# సింగరేణి భవన్‌లో ఐఎన్‌టీయూసీ మీటింగ్ పెట్టడం దుర్మార్గమైన చర్య.

- సీఎండీ సీట్లో కూర్చోని అగౌరవ పరిచిన జనక్‌ప్రసాద్..
- అనుమతి ఇచ్చిన అధికారులపై యాజమాన్యం చర్యలు తీసుకోవాలని డిమాండ్..
- ఏఐటీయూసీ ఉప ప్రధాన ఎల్లాగౌడ్, బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోషం..




**గోదావరిఖని, జనంసాక్షి :**
సింగరేణి భవన్‌లో ఐఎన్టీయుసి యూనియన్ కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేయడం దుర్మార్గమైన చర్య అని, ఐఎన్టీయుసి సమావేశం ఏర్పాటు కోసం సింగరేణి భవన్ ను అనుమతి ఇచ్చిన అధికారుల పై యాజమాన్యం, రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్, బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోషం లు డిమాండ్ చేశారు.ఆదివారం గోదావరిఖని భాస్కర్‌రావు భవన్‌లో జరిగిన ఏఐటియుసి ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు పాల్గొని మాట్లాడుతూ 135 ఏండ్ల సింగరేణి చరిత్రలో ఏ యూనియన్ సింగరేణి భవన్ లో సమావేశాలు పెట్టిన సందర్భాలు లేవని వారు పేర్కొన్నారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం అండ చూసుకుని ఐఎన్టీయుసి నాయకులు జనక్‌ప్రసాద్ వారి కార్యకర్తల సమావేశం ఏర్పాటు కోసం సింగరేణి భవన్ ను అక్రమంగా వాడుకోవడాన్ని వ్యతిరేకిస్తు న్నామని, ఇది సింగరేణి కంపేనీని, కార్మికుల ను మరియు సి అండ్ ఎండిని అవమానపరిచి,అగౌరవ పరిచారని వారు పేర్కొన్నారు.కార్మికుల సమస్యల పై సమీక్ష నిర్వహించేందుకు సింగరేణి భవన్‌లో జరిగిన ఐఎన్టీయుసి కార్యకర్తల సమావేశంలో సి అండ్ ఎండి కుర్చీలో జనక్‌ప్రసాద్ కూర్చొని సమీక్ష నిర్వహించడాన్ని అధికార అహంకారం మని దీనిపై కార్మిక వర్గం కన్నెర్ర చేస్తున్నారని వారు పేర్కొన్నారు. ఐఎన్టీయుసికి సమావేశం ఏర్పాటు కోసం సింగరేణి భవన్‌ను అనుమతి ఇచ్చిన అధికారుల పై యాజమాన్యం, రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. అదే విధంగా డిసెంబర్ 26న సింగరేణి కార్మికులకు చెందిన సమస్యల పరిష్కారం కోసం డైరెక్టర్-పాతో మాట్లాడి మెప్పించడం జరిగిందని ముఖ్యంగా రిటైర్డ్ ఉద్యోగులకు క్వార్టర్ ఖాళీతో సంబంధం లేకుండా 34శాతం లాభాల్లో వాటా మరియు దీపావళి బోనస్ చెల్లిస్తారని,మైనింగ్ స్టాప్ కు అన్ ఫిట్ ఐన వారికి సూటబుల్ జాబ్ ఇచ్చేందుకు అంగీకరించారని, ఇటీవల పంచాయతీ ఎన్నికల్లో విధులకు హాజరు ఐన సింగరేణి ఉద్యోగులకు ఓ.డి ఇచ్చేందుకు అంగీకరించారని తెలిపారు. మిగతా కార్మిక సమస్యల పరిష్కారం కోసం జనవరిలో జరిగె స్ట్రక్చర్ కమిటీ సమావేశంలో చర్చించి నిర్ణయం తీసుకుంటామని యాజమాన్యం తెలిపిందని వారు తెలిపారు.అదేవిధంగా 2026 నూతన సంవత్సరం మరియు సంక్రాంతి సందర్భంగా కార్మిక వర్గానికి ఏఐటియుసి శుభాకాంక్షలు తెలపడం జరుగుతుందని వారు పేర్కొన్నారు. ఇంకా ఈ సమావేశంలో ఏఐటియుసి కేంద్ర కార్యదర్శి కవ్వంపల్లి స్వామి, అర్జీ వన్ బ్రాంచి సహాయ కార్యదర్శి రంగు శ్రీను, ఉపాధ్యక్షులు మాదన మహేష్, ఏఐటియుసి నగర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎంఎ గౌస్, నాయకులు బోగ సతీష్‌బాబు, దొంత సాయన్న, బండి మల్లేష్, దాసరి శ్రీనివాస్, బలుసు రవి, చెప్యాల భాస్కర్, నాయిని శంకర్, గుర్రం ప్రభుదాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఈతచెట్టుపై నుండి పడి గీత కార్మికునికి గాయాలు

**రామగుండం, జనంసాక్షి :**
అంతర్గాం మండలంలోని పెద్దంపేట గ్రామానికి చెందిన పైడిపెల్లి రాజయ్య గౌడ్ అనే గీత కార్మికుడు. ఆదివారం ప్రమాదవ శాత్తు ఈత చెట్టుపై నుండి పడటంతో గాయలయ్యాయి. ఈత చెట్టు ఎక్కి కళ్ళు తీస్తుండగా ప్రమాదవశాత్తు నిచ్చన జారి కిందపడి కేకలు వేయటంతో. తోటి గీత కార్మికులు గమనించి కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చి. ఆటోలో గోదావరిఖని లోని ప్రభుత్వ అస్పత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు కుడి కాలు తొంటి భాగంలో విరిగినట్లు తెలిపారని అయన కుమారుడు గ్రామ వార్డు సభ్యులు విజయ్ గౌడ్ తెలిపారు. బాధితుడు నిరుపేద కావటంతో ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని. గ్రామ గీత కార్మిక సంఘం అధ్యక్షులు మేరుగు కుమార్ గౌడ్ అ సంఘం గ్రామ నాయకులు కోరారు.



## రైల్వే సెంట్రల్ సీసీఎం కు ఘన సన్మానం

**రామగుండం, జనంసాక్షి :**
బాలార్ష ఇన్స్పెక్షన్ విభాగంలో రైల్వే సీసీఎం అకల్కను. డివిజనల్ రైల్వే మెంబర్ అనుమాస శ్రీనివాస్ శనివారం మర్యాద పూర్వకంగా కలిసి పట్టు షాలువతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బలార్ష నుండి మొదలయ్యే రైళ్లలోని బాతు రూములలో నీటి సౌకర్యం సరిగా లేదని అయనడీల్ దృష్టికి తీసుకుపోగా. వెంటనే స్పందించి సంబంధిత అధికారులతో మాట్లాడి. తక్షణమే భాతు రూములలో నీటి సౌకర్యం కల్పించాలని అదేశించారని. ఇందుకు ఆయనకు ప్రయాణికుల పక్షాన ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నానని అనుమాస శ్రీనివాస్ తెలిపారు.



## అంబేద్కర్ ఫెలోషిప్ అవార్డు గ్రహితకు సన్మానం..

**గోదావరిఖని, జనంసాక్షి :**
డిసెంబర్ 12న న్యూఢిల్లీలో జరిగిన అఖిల భారత దళిత్ సమ్మిట్‌లో రామగుండం ప్రాంతానికి చెందిన మాల మహానాడు అధికార ప్రతినిధి కడమండ శ్రీహరికి భారతీయ దళిత సాహిత్య అకాడమీ, న్యూఢిల్లీ వారిచే అంబేద్కర్ ఫెలోషిప్ నేషనల్ అవార్డ్-2025అవార్డును ప్రదానం చేశారు.ఈ సందర్భాన్ని పురస్కరించుకొని ఆదివారం గోదావరిఖనిలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు వ్యాల్ల హరీష్‌రెడ్డి పూలమాల..శాలువతో ఘనంగా సన్మానించారు.అనంతరం హరీష్‌రెడ్డి మాట్లాడుతూ ఈ సమాజంలో పేరుకు పోయిన కుల వివక్షపై పోరాటం చేస్తూ జాతి అభ్యున్నతికి పాటుపడుతున్న శ్రీహరికి అవార్డు రావడం సంతోషంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ అధికార ప్రతినిధి జహీద్‌పాషా, మాజీ కార్పొరేటర్లు ఎన్వి రమణారెడ్డి, బొబ్బిలి సతీష్, మెరుగు చంద్రమౌళి, మాజీ ఉప సర్పంచ్ నర్సింగ్, యువజన విభాగ అధికార ప్రతినిధి బూరుగు వంశీకృష్ణ, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మడిశెట్టి రవీందర్, అల్లి గణేష్, శ్రీహరి,తదితరులు పాల్గొన్నారు.





## పారిశుద్ధ్య కార్మికులు.. నిరుపేద కూలీలకు దుప్పట్లు పంపిణీ..

**గోదావరిఖని, జనంసాక్షి :**
కరీంనగర్ పట్టణానికి చెందిన ప్రముఖ టాక్స్ కన్సల్టెంట్ దివంగత రంగాచారి ప్రథమ వర్ధంతి సందర్భంగా ఆదివారం గోదావరిఖని లక్ష్మీనగర్ లేబర్ అడ్డా వద్ద 320-జి డిస్ట్రిక్ట్ గవర్నర్ లయన్ సింహరాజుల కోదండరామ్-ఎల్ఎన్ రమాదేవి దంపతుల చేతులమీదుగా పారిశుద్ధ్య కార్మికులకు.. నిరుపేదలకు దుప్పట్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.డిస్ట్రిక్ట్ గవర్నర్ మాట్లాడుతూ టాక్స్ రంగంలో మెలకువలు నేర్పిన గురువును మర్చిపోకుండా ప్రథమ వర్ధంతి రోజున గురువు జ్ఞాపకార్థం ఇంత మంచి సేవా కార్యక్రమాన్ని చేపట్టిన ప్రముఖ టాక్స్ కన్సల్టెంట్ అండ్ లయన్స్ క్లబ్ ఆఫ్ గోదావరిఖని లక్ష్మీనగర్ ప్రెసిడెంట్ లయన్ అనుగం క్రిష్ణమూర్తి, టీంను అభినందించారు.లయన్స్ క్లబ్ ఆఫ్ గోదావరిఖని లక్ష్మీనగర్ సమక్షంలో జరిగిన ఈ కార్యక్రమంలో క్లబ్ సెక్రటరీ ఎల్ఎన్ ఆవునూరి శంకర్, ట్రెజరర్ గాట్ ఎల్ఎన్ చొక్కారపు వెంకటేశ్వర్లు, చొక్కారపు కాశీనాథం, గాట్ ఎల్ఎన్ బంక రామస్వామి, ఆర్‌సీ ఎల్ఎన్ రాజేందర్, జెడ్‌సీ ఎల్ఎన్ నార్ల ప్రసాద్,ఇతర క్లబ్ అధ్యక్షులు మామిడిపల్లి శ్రీధర్, రేణుకుంట చందర్‌కుమార్, వడ్లకొండ ఎల్లప్ప, సీనియర్ ఎల్ఎన్ సభ్యులు జేపీ చావ్డా, మల్లిఖార్జున్, గోపాల్‌రావు, కోదాటి ప్రవీణ్, సారయ్య తదితరులు పాల్గొన్నారు.

## పాండిచ్చేరి ముఖ్యమంత్రి చేతులమీదుగా అవార్డు పొందిన రవిసుమన్..

**గోదావరిఖని, జనంసాక్షి :**
స్థానిక మార్కండేయకాలనీలోని తెలంగాణ షార్ట్ ఫిలిం ప్రొడ్యూసర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ స్థానిక రేడియం శ్రీనివాస్ కుమారుడు రవిసుమన్ ఇటీవల పాండిచ్చేరిలోని సెంట్రల్ యూనివర్సిటీలో మాస్ మీడియా అండ్ కమ్యూనికేషన్‌లో జాయిన్ అయిన కొద్ది మాసాలలోనే కేంద్ర ప్రభుత్వం తలపెట్టిన స్వచ్ఛ భారత్ షార్ట్ ఫిలిం కాంటెస్టోలో పాల్గొని ప్రతిభను ప్రదర్శించి తీసిన లఘు చిత్రానికి అవార్డు రావడం..అవార్డు పాండిచ్చేరి ముఖ్యమంత్రి చేతులమీదుగా అందుకోవడం గోదావరిఖని ప్రజలందరికీ గౌరవంగా ఉంది.అలాగే కళాకారుల అందరికీ కూడా ఎంతో ఆదర్శనీయంగా ఇంప్రెషన్ గా ఉందని ఈ సందర్భంగా పాల్గొన్న పురప్రముఖులు, కళాకారులు, ప్రొడ్యూసర్లు రవిసుమన్ కొనియాడుతూ అభినందించారు.ఈ కార్యక్రమంలో నిర్మాతల మండలి పెద్దపల్లి శాఖ అధ్యక్షులు కొమ్మ కుమార్‌యాదవ్, కళాతోరణం ఆర్టిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ అమేజింగ్ స్టార్ అశోక్ వేముల, సీనియర్ కళాకారులు దామెర శంకర్, దయానంద్‌గాంధీ, కార్మిక నాయకులు సిహెచ్ ఉపేందర్, డైరెక్టర్లు గొట్టే మహేష్, నగునూరి విజయ్, సంపత్ ఊదరి, బిఎన్ క్రియేషన్ అధినేత బడికిల గణేష్, జక్కిని శ్రీలత, మేకల శ్రీకాంత్, డాక్టర్ జెవీ రాజు, న్యూ ఇండియా పార్టీ, సీనియర్ కళాకారులు వాసు, కుమార్, లక్ష్మణ్, అంజన్న, దామెర రాజేష్, రేడియం శ్రీనివాస్, శంకర్, ఉపాధ్యాయులు సతీష్, తదితరులు పాల్గొన్నారు.



## 'ఖని'లో కాంగ్రెస్ 141వ ఆవిర్భావ వేడుకలు..

**గోదావరిఖని, జనంసాక్షి :**
కాంగ్రెస్ 141వ ఆవిర్భావం సందర్భంగా శివాజీనగర్ షాపింగ్ కాంప్లెక్ ప్రధాన కూడలిలో వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు బొంతల రాజేష్ హాజరై కాంగ్రెస్ పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మహాత్మాగాంధీ పేరును జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నుంచి తొలగించడం హేయమైన చర్య అని పేర్కొన్నారు.తొలగించడాన్ని నిరసిస్తూ నల్ల బ్యాడ్జిలతో కాంగ్రెస్ పార్టీ..అనుబంధ సంఘాల నాయకులు ర్యాలీ తీశారు.గోదావరిఖని ప్రధాన చౌరస్తాలోని గణేష్‌చౌక్‌లో మహాత్మాగాంధీ విగ్రహానికి పూలమాలలు వేశారు.ఈ కార్యక్రమంలో గోదావరిఖని టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు తిప్పారపు శ్రీనివాస్, కాల్వ లింగస్వామి, మాదరబోయిన రవికుమార్, గట్ల రమేష్, ఎన్ఎస్‌యుఐ నాయకులు ఉదయ్‌రాజ్, కాంగ్రెస్ నాయకులు,అనుబంధ సంస్థల నాయకులు ముస్తఫా, సుతారి లక్ష్మన్‌బాబు, బొమ్మక రాజేష్, కొప్పుల శంకర్, చుక్కల శ్రీనివాస్, ఉమా-సాంబమూర్తి, దూళికట్ట సతీష్, కొమ్ము వేణు,యాకుబ్,పంజా శ్రీనివాస్, శోభా, స్వప్న, శాంతీ, నజీముద్దీన్, మేకల పోషం, ఉల్లంగుల రమేష్, దశార్థం, గడ్డం శ్రీనివాస్, అశోక్, కుంట సది, బర్ల స్వామి, పీక అరుణ్‌కుమార్,హమీద్,కూడుదల శివ, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం

**వేములవాడ(జనంసాక్షి):**
వేములవాడ రూరల్ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పార్టీ ఆవిర్భావ దినోత్సవం వట్టెంల గ్రామంలో ఘనంగా నిర్వహించారు. పార్టీ జెండా ను వేములవాడ రూరల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వకులాభరణం శ్రీనివాస్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏఎంసీ చైర్మన్ రొండి రాజు హాజరయ్యారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ గ్రామీణ ఉపాధి హామీ పథకం లో గాంధీ పేరుని తీసేయడం బిజెపి చేస్తున్న సిగు మాలినతనాన్ని ఎండగట్టుటకు యూపీఏ ప్రభుత్వం ఏర్పాటు చేసిన గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసే దిశలో బిజెపి ప్రభుత్వం అనుసరిస్తుందని దీన్ని ప్రజలందరూ ఖండించవలసిందిగా గాంధీ పేరును తొలగించినట్లయితే తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన తెలియజేస్తామని బిజెపి ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అదేవిధంగా వేములవాడ నియోజకవర్గంలో పెద్దలు గౌరవనీయులు ప్రభుత్వ విప్ ఆదిశినన్న చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలకు ప్రజలు



గుర్తించి వేములవాడ రూరల్ మండలంలో అధిక సర్పంచులను గెలిపించినందుకు ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వట్టెంలా నూతన సర్పంచ్ రంగు వెంకటేశం, ఫాజుల్ నగర్ గ్రామ సర్పంచ్ గడ్డం లికిత శేఖర్, నములు గుండుపల్లి సర్పంచ్ సతీష్ రెడ్డి, వెంకటం పల్లి సర్పంచ్ ఆవు నూరి లక్ష్మి నరసయ్య, బాలరాజ్ పల్లి సర్పంచ్ హేమలత నర్సయ్య, చెక్కపల్లి సర్పంచ్ అడ్డిక లక్ష్మి శ్రీనివాస్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు బత్తిని ఎల్లయ్య, బండ శ్రీనివాసు, సోయినేని కరుణాకర్, బొద్దు రాములు, నాగుల మల్లయ్య, ఏఎంసీ డైరెక్టర్స్ పాలకుర్తి పరశురాములు, వనపర్తి పరశురాములు, ఉప సర్పంచులు పాలకుర్తి శంకరయ్య, మల్లేశం ,వినోద్, గ్రామ శాఖ అధ్యక్షులు గుడిసె శంకరయ్య, నా రెడ్డి సత్యనారాయణ రెడ్డి, రాధాకృష్ణ, వివిధ గ్రామాల అవార్డు సభ్యులు, కాంగ్రెస్ నాయకులు, ఓబిసి మండల అధ్యక్షులు మల్లేశం, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రోమల ప్రవీణ్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ అట్టడుగు బడుగు బలహీన వర్గాల పార్టీ!

**○ దేశాన్ని రక్షించేది కాంగ్రెస్ పార్టీ ఏ! ○ కేంద్రంలో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వం..**

**○ మార్కెట్ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు ○ ఘనంగా కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం**

**సుల్తానాబాద్,డిసెంబర్ 28(జనంసాక్షి) :**
కాంగ్రెస్ పార్టీ అట్టడుగు బలహీన వర్గాల పార్టీ అని కాంగ్రెస్ పార్టీకి దేశంలోనే బలమైన చరిత్ర ఉందని, వచ్చే ఎన్నికల్లో కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని మార్కెట్ కమిటీ చైర్మన్ మి నుపాల ప్రకాష్ రావు, సీనియర్ కాంగ్రెస్ నేత బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దన్నాయక్ దామోదర్ రావు, మాజీ సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, రైతు సెల్ మండల అధ్యక్షులు పన్నాల రామన్న, మండల కాంగ్రెస్ అధ్యక్షులు చిలుక సతీష్ అన్నారు. ఆదివారం కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని స్థానిక నెహ్రూ విగ్రహం వద్ద కాంగ్రెస్ పార్టీ శ్రేణుల మధ్య పార్టీ జెండా ఆవిష్కరించి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ భారత స్వాతంత్ర ఉద్యమ పోరాటంలో ఎంతోమంది కాంగ్రెస్ వాదులు తమ ప్రాణాలను పణంగా పెట్టి



స్వాతంత్రాన్ని సాధించుకున్నారని, స్వాతంత్రం వీధించిన తర్వాత కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి అట్టడుగు బలహీన వర్గాల కోసం అనేక సంక్షేమ పథకాలను అమలుచేసి



దేశానికే ఆదర్శంగా నిలుస్తున్న ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అని కొనియాడారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ భారీ మెజార్టీతో కేంద్రంలో అధికారంలోకి రావడం ఖాయమని, తెలంగాణ రాష్ట్రంలో తిరిగి కాంగ్రెస్ పార్టీ భారీ మెజార్టీతో గెలుపొందుతోందని తమ ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీలో అన్ని వర్గాలకు సమచితస్థానం ఉంటుందని బి సి ఎస్ సి ఎస్ టి మైనార్టీలే ఎక్కువగా కాంగ్రెస్ పార్టీలో క్రియాశీలక పాత్ర పోషిస్తారని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు గడుస్తున్న తరుణంలో ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తూ ప్రజల హృదయాలలో చెరుగని ముద్ర వేసుకున్నామని స్పష్టం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం రానున్న రోజులలో బడుగు బలహీన వర్గాల కోసం అనేక సంక్షేమ పథకాలు తెచ్చి, కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలన్నీ ఒక్కొక్కటిగా నెరవేరుస్తామన్నారు. పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ఎమ్మెల్యేగా పెద్దపల్లి నియోజకవర్గానికి కోట్లాది రూపాయల నిదులు తీసుకువస్తూ, అభివృద్ధి ప్రధాతగా నిలుస్తున్నారని కొనియాడారు. మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రకాష్ రావు కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాశరావు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దన్నాయక్ దామోదర్ రావు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు చిలుక సతీష్, మాజీ సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, రైతు సెల్ మండల అధ్యక్షుడు పన్నాల రామన్న, నారాయణరావుపల్లి, నరసయ్య పల్లి, భూపతిపూర్,సర్పంచులు నామని రాజిరెడ్డి, జూపల్లి తిరుమలరావు, పోచంపల్లి చిన్నయ్య,కాంగ్రెస్ నేతలు దుగ్యాల సంతోష్ రావు, ఏరుకొండ రమేష్, వేగోళం అబ్బయ్య గౌడ్, చింతల రాజు, పల్ల సురేష్, గజ బీం కార్ శ్రీనివాస్, అమ్మిరి శెట్టి రాజలింగం, అమిరిశెట్టి తిరుపతి, రౌతు సూర్యం, ఆవుల శివకృష్ణ, నన్ను, రఫిక్, మేంగాని శ్రీనివాస్, మోబిన్, ఆరెపల్లి కిరణ్, న్యాతరి దేవేందర్, కోట శ్రీనివాస్, తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు మహిళలు పాల్గొన్నారు.



# బిజెపిలో చేరిన చెక్కపల్లి బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు గీస ఎల్లయ్య

**కండువా కప్పి ఆహ్వానించిన బిజెపి జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి**

**వేములవాడ, డిసెంబర్ 28 (జనంసాక్షి):**
వేములవాడ రూరల్ మండలంలో బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి బిజెపిలో చేరిన గ్రామ శాఖ అధ్యక్షుడు. భారతీయ జనతా పార్టీ వేములవాడ రూరల్ మండలాధ్యక్షులు బూరుగుపల్లి పరమేష్ ఆధ్వర్యంలో చెక్కపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు, గతంలో సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేసిన గీస ఎల్లయ్య యాదవ్ బిఆర్ఎస్ పార్టీకి గుడ్ బై చెప్పారు. శనివారం జరిగిన ఒక ప్రత్యేక కార్యక్రమంలో ఆయన తన అనుచరులతో కలిసి బిజెపిలో చేరారు. ఈ కార్యక్రమానికి బిజెపి రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి ముఖ్య అతిథిగా హాజరయ్యారు ఈ సందర్భంగా ఎల్లయ్య యాదవ్‌కు జిల్లా అధ్యక్షులు పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ ప్రజా వ్యతిరేక విధానాలకు విసిగిపోయి అనేకమంది నాయకులు బిజెపి వైపు చూస్తున్నారని పేర్కొన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం అభివృద్ధి పథంలో దూసుకుపోతుందని, అందుకే గ్రామ స్థాయి నాయకులు సైతం బిజెపి సిద్ధాంతాలకు ఆకర్షితులవుతున్నారని తెలిపారు. చెక్కపల్లిలో ఎల్లయ్య యాదవ్ పార్టీలో చేరడం వల్ల వేములవాడ నియోజకవర్గంలో బిజెపి మరింత బలోపేతం అవుతుందని ధీమా వ్యక్తం చేశారు. రాబోయే రోజుల్లో మరిన్ని చేరికలు ఉంటాయని ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు స్పష్టం చేశారు.?ఈ కార్యక్రమంలో రూరల్ మండల ఇన్చార్జ్, జిల్లా ఉపాధ్యక్షులు బండ మల్లేశం, బిజెపి సీనియర్ నాయకులు గోపు బాలరాజు,ఎదురుగట్ల సర్పంచ్ కదారి సంధ్య తిరుపతి, అచ్చన్నపేట ఉపసర్పంచ్ దానే తిరుపతి, చెక్కపల్లి ప్రధాన కార్యదర్శి తోట శేఖర్, వనపర్తి పరశురాం, ఉపాధ్యక్షులు లింగంపల్లి కుంటయ్య పాల్గొన్నారు. అలాగే చెక్కపల్లి గ్రామ బూత్ అధ్యక్షులు చొప్పరి కరుణాకర్, కొండవీణ ప్రశాంత్, సీనియర్ నాయకులు మల్యాల రాజు గౌడ్, అడ్డిక సంతోష్ రెడ్డి, సంటి మహేష్, మోగులోజి సత్యం, అన్నం నరసయ్య, రేగుల శ్రీకాంత్ తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గ్రామ అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీలో చేరా!

**○ నీరుకుల్ల సర్పంచ్ కాంపల్లి సతీష్**

**○ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే విజయ రమణారావు**

**సుల్తానాబాద్,డిసెంబర్ 28(జనంసాక్షి) :**
నీరుకుల్ల గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకే అధికార పార్టీ అయిన,కాంగ్రెస్ పార్టీలో చేరానని మీరు కుల సర్పంచ్ కాంపల్లి సతీష్ తెలిపారు. ఆదివారం పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు సమక్షంలో కాంపల్లి సతీష్ కాంగ్రెస్ పార్టీలో చేరగా ఎమ్మెల్యే విజయరమణారావు పార్టీ కండువా వేసి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయ రమణారావు మాట్లాడుతూ నీరు కుల్ల గ్రామానికి అవసరమైన అభివృద్ధి నిధులు మంజూరు చేస్తానని ఎమ్మెల్యే విజయరమణారావు హామీ ఇచ్చారు. ఆయన వెంట వార్డు సభ్యులతో పాటు కాంగ్రెస్ నాయకులు పొన్నం చంద్రయ్య గౌడ్, వార్డు సభ్యులు ముత్యం జ్యోశీల, దుగ్యాల భూమ్ రావు, నీరుకుల్ల గ్రామ యువకులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీలో చేరిన కథలాపూర్ ఉప సర్పంచ్

## కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించిన రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**కథలాపూర్,డిసెంబర్ 28,(జనంసాక్షి)**
జగిత్యాల జిల్లా కథలాపూర్ మండల ఉప సర్పంచ్ చెట్ పల్లి ప్రసాద్, వార్డు సభ్యులు బింగి వాణి – సాయబ్ (6 వ వార్డ్ మెంబెర్ ), బాపూరపు దేవేందర్ (11 వ వార్డ్ మెంబెర్ ), గన్నరపు శ్రీనివాస్, తోగిటి దామోదర్, తోగిటి శ్రీనివాస్,హరిబ్రహ్మం,పోడేటి తిరుపతి, మార్గం గంగాధర్, గోడిసేలా శ్రీకాంత్, బావు నవీన్ శ్రీరాముల సాయికృష్ణ, చెట్పల్లి గణేష్,బత్నాతే సంతోష్, వాసం సిద్ధివినాయక్, తోగిటి రవి, తోగిటి సంతోష్,కోరేపూ జీవన్, నల్ల నిఖిల్, చిట్యాల వెంకటేష్, నల్ల రాజు, నల్ల సతీష్, చెట్పల్లి లక్ష్మణ్, బాపురపు మహేష్, నల్ల అజయ్, ఆకుల శ్యామ్, రాయి కంటి శంకర్, తొగిటి సంతోష్, తొగిటి సత్యనారాయణ, పలువురు కథలాపూర్ గ్రామ వివిధ పార్టీ కీ చెందిన యువకులు కాంగ్రెస్ పార్టీ పథకాలకు ఆకర్షితులై సుమారు 50 మంది యువకులు రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ చేరారు.. ఈ సందర్భంగా వారికి రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి



ఆహ్వానించారు. వారు మాట్లాడుతూ వేములవాడ నియోజకవర్గంలో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలకు నచ్చి కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు కాయితి నాగరాజు, మునురుకాపు జిల్లా అధ్యక్షులు చెదలు సత్యనారాయణ, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పులి శిరీష హరిప్రసాద్, రాష్ట్ర ఫిషర్మెన్ కార్యదర్శి కల్లెడ గంగాధర్, మండల కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి జవ్వాజి రవి, కథలాపూర్ గ్రామ సర్పంచ్ న్యావనంది శేఖర్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కస్తూరి నరేష్ తదితరులు పాల్గొన్నారు..

# కల్వచర్లలో కాంగ్రెస్ పార్టీ స్థాపన దినోత్సవం

## నూతన ఉపాధి హామీ చట్టం పేదలకు నష్టం

రామగిరి, జనంసాక్షి :
రామగిరి మండలం కల్వచర్ల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ జెండాను ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడిన నాయకులు దేశ స్వాతంత్ర్య పోరాటంలో కాంగ్రెస్ పార్టీ చేసిన సేవలను గుర్తు చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో తీసుకువచ్చిన ఉపాధి హామీ పని చట్టం వల్ల గ్రామీణ పేదలకు పని, ఆదాయం లభించిందని చెప్పారు. పేదల కోసం నిలబడ్డ పార్టీ కాంగ్రెస్ మాత్రమేనని, ప్రజల సమస్యలపై కాంగ్రెస్ ఎప్పుడూ పోరాటం చేయడంలో ముందుండేదని తెలిపారు అయితే బిజెపి ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన ఉపాధి హామీ పని చట్టం పేదలకు నష్టం చేసేలా ఉందని విమర్శించారు. ఉపాధి అవకాశాలు తగ్గించే ఇలాంటి నిర్ణయాలను కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని స్పష్టం చేశారు.గ్రామ అభివృద్ధి, ప్రజల హక్కుల కోసం కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ పోరాడుతుందని, కార్యకర్తలు అందరూ ఐక్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు ముచ్చుకుర్తి శ్రీనివాస్, మాజీ ఉప సర్పంచ్ వేము కనకయ్య,యూత్ అధ్యక్షులు రెండ్ల కృష్ణమూర్తి, ఒర్రె సదయ్య,మాజీ ఎంపీటీసీ కొలిపాక లక్ష్మి సత్తయ్య, వార్డు సభ్యులు బండ సంపత్, గోనె రాము, బీసీ సెల్ అధ్యక్షులు వీరబోయిన రాజమౌళి, గ్రామ సీనియర్ కాంగ్రెస్ నాయకులు వేముల వెంకటేశ్వర్లు, బూడిద రాజేందర్, అసం రాజు, మెట్టు ప్రభాకర్, రొడ్డ సంపత్, సురం లక్ష్మణ్, సందీప్, తడబోయిన కుమార్,మారుతి మరియు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గ్లోబల్ తెలంగాణ అసోసియేషన్ పెద్దపల్లి జిల్లా కార్యవర్గం ప్రమాణ స్వీకారం

**పెద్దపల్లి,డిసెంబర్ 28(జనంసాక్షి) :**
హైదరాబాదులోని అక్షయ కన్వెన్షన్ లో జరిగిన గ్లోబల్ తెలంగాణ అసోసియేషన్ మెగా కన్వెన్షన్ లో పెద్దపల్లి జిల్లా కార్యవర్గ ప్రమాణస్వీకారం యూఎస్ఏ జిటిఏ ఫౌండర్ చైర్మన్ కల్వల విశ్వేశ్వర్ రెడ్డి, జిటిఏ తెలంగాణ ఫౌండర్ మల్లారెడ్డి, తెలంగాణ జిటిఏ ఆర్గనైజర్ జూపల్లి మంజులరావు, చేతుల మీదుగా నిర్వహించడం జరిగింది. పెద్దపెల్లి జిల్లా తెలంగాణ గ్లోబల్ అసోసియేషన్ ముఖ్యఅతిథిగా తెలంగాణ స్టేట్ ఉమెన్ కమిషన్ మెంబర్ కటారి రేవతి రావు హాజరై వారి యొక్క ఆధ్వర్యంలో అధ్యక్షులుగా వేల్పూరి సంపత్ రావు, కార్యదర్శిగా డాక్టర్ అశోక్ కుమార్ మరియు ఇతర కార్యవర్గ సభ్యుల ప్రమాణ స్వీకారం మహెూత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా ఉమెన్ కమిషన్ మెంబర్ కటారి రేవతి రావు మాట్లాడుతూ గ్లోబల్ తెలంగాణ అసోసియేషన్ మెగా కన్వెన్షన్ హైదరాబాదులో నిర్వహించి ప్రతి జిల్లా నుండి కార్యవర్గాన్ని ఎన్నుకొని ప్రమాణస్వీకారం ఉత్సవం చేయించి. గ్లోబల్ తెలంగాణ అసోసియేషన్ ఆధ్వర్యంలో తెలంగాణని అభివృద్ధి పరచడంలో అసోసియేషన్ ప్రతి జిల్లాలో కార్యవర్గాన్ని ఏర్పరిచి విద్యా వైద్య ఇతర సామాజిక సేవా కార్యక్రమాలు



నిర్వహించడం కొరకు ఈ యొక్క కార్యవర్గాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని పెద్దపల్లి జిల్లాలో సంస్కృతి సంప్రదాయాలను కాపాడుతూ ఎక్కడో అవసరం ఉన్న అక్కడ జిటిఏ ద్వారా సేవా కార్యక్రమం నిర్వహించి తోడ్పాటు అందిస్తామని తెలియజేయడం జరిగింది ఈ సందర్భంగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన కార్యవర్గ సభ్యులకి అభినందనలు తెలియజేయడం జరిగింది ఈ సందర్భంగా అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ తమను గ్లోబల్ తెలంగాణ అసోసియేషన్ కార్యవర్గంలోకి తీసుకొని తమపై ఉంచిన నమ్మకాన్ని 100% ఎలాంటి అవసరం ఉన్న తమ సాయి శక్తుల కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలియజేయడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో తెలంగాణ స్టేట్ ఉమెన్ కమిషన్ మెంబర్ కటారి రేవతి రావు,యూఎస్ఏ జిటిఏ వ్యవస్థాపకులు కల్వల విశ్వేశ్వర్ రెడ్డి, మల్లారెడ్డి, మంజులరావు, మూల విజయ రెడ్డి అధ్యక్షులు వేల్పూరి సంపత్ రావు, కార్యదర్శి డాక్టర్ అశోక్ కుమార్ , జూలపల్లి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పాతకుల అనిల్, కార్యవర్గ సభ్యులు కంకటి శ్రీనివాస్, డివిఎస్ మూర్తి ,తడుపునూరి శ్రీనివాస్, మదగొని వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



# బీసీ సంక్షేమ సంఘం పటిష్టతకు కృషి చేయాలి

## జిల్లా అధ్యక్షులు కందుల సదాశివ్

**పెద్దపల్లి,డిసెంబర్ 28(జనంసాక్షి) :**
బీసీ సంక్షేమ సంఘం పటిష్టత, బలోపేతమే లక్ష్యంగా ప్రతి బీసీ నాయకుడు కృషి చేయాలని తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు కందుల సదాశివ్ కోరారు. ఆదివారం పెద్దపల్లి ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో సంఘం నూతన కార్యవర్గాన్ని జిల్లా అధ్యక్షులు కందుల సదాశివ్ ప్రకటించారు.ఈ సందర్భంగా జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలుగా కాసగోని నిర్మలాదేవి గౌడ్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గా జునుగారి సుధాకర్, జిల్లా యూత్ ప్రెసిడెంట్ గా తమ్మెడబోయిన రాజ్ కుమార్ యాదవ్ లను నియమిస్తూ వారికి నియామక పత్రాలను అందజేశారు.ఈ సందర్భంగా సదాశివ్ మాట్లాడుతూ నూతనంగా బాధ్యతలు స్వీకరించిన జిల్లా కార్యవర్గ సభ్యులు బీసీల హక్కులు, సంక్షేమం కోసం అంకితభావంతో పనిచేయాలని, సంఘాన్ని క్షేత్ర స్థాయిలో బలోపేతం చేయాలని దిశానిర్దేశం చేశారు. బీసీల సమస్యల పరిష్కారానికి సంఘం ఎప్పుడూ ముందుంటుందని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షురాలు సిరవేన స్వప్న, ప్రధాన కార్యదర్శి చర్లపల్లి సురేష్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి అశోక్ పటేల్, సలహాదారులు డాక్టర్ మంద భాస్కర్ యాదవ్, తదితరులు పాల్గొని నూతనంగా నియమితులైన నాయకులు బీసీల సంక్షేమం కోసం అంకితభావంతో పనిచేయాలని సూచించారు. వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఘనంగా కాంగ్రెస్ 141 వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు

**పెద్దపల్లి,డిసెంబర్ 28(జనంసాక్షి) :**
పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు ఆదేశాల మేరకు పెద్దపల్లిలో పట్టణం కాంగ్రెస్ పార్టీ కార్యాలయ ఆవరణలో ఆదివారం పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు బూషనవేణ సురేష్ గౌడ్ ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పార్టీ జెండా ఆవిష్కరించి మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు సురేష్ గౌడ్, మైనారిటీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మస్రత్ మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం ఎందరో కాంగ్రెస్ నాయకులు ప్రాణాలర్పించారని అన్నారు. దేశంలో అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేసి పేదలకు అండగా నిలిచింది కాంగ్రెస్ అని గుర్తు చేశారు. రాష్ట్రంలో సీఎం రేవంత్ నాయకత్వంలో సర్పంచ్ ఎన్నికల్లో ఆదరించిన విధంగా రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బొంకూరి అవినాష్, రాష్ట్ర ఉపాధ్యక్షులు మిట్టపల్లి వెంకటేష్, నాయకులు భూతగడ్డ సంపత్, నెత్తెట్ల కుమార్ యాదవ్, తాడూరు శ్రీమాన్, పట్టణ ప్రధాన కార్యదర్శి దొడ్డుపల్లి జగదీష్, బండారి సునీల్ గౌడ్, బొడ్డుపల్లి శ్రీనివాస్, నాంసాని శ్రీనివాస్,తిరుమలేష్, భూపేంద్ర ఫణి, గంగుల రాకేష్, వెంకటేష్, రవి, అమిరిశెట్టి సతీష్, నదీమ్, మసూద్, హకీం, మేడగొని శ్రీనివాస్ గౌడ్, సంతోష్, దేవరకొండ రాజు, తదితరులు పాల్గొన్నారు.





# పెద్ద కొడప్గల్ లో ఉచిత హెల్త్ క్యాంప్

**పెద్ద కొడప్గల్ డిసెంబర్ 28 (జనంసాక్షి):** పెద్ద కొడప్గల్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో ఆదివారం మాజీ ఎంపీపీ ప్రతాప్ రెడ్డి ఆధ్వర్యంలో ఉచిత హెల్త్ క్యాంప్ నిర్వహించారు. క్యాంప్‌కు వచ్చిన మండల ప్రజలకు గుండెకు సంబంధించిన వైద్యులు పరిశీలించి ఈసీజీ పరీక్షలు, బీపీ, షుగర్ పరీక్షలు ఉచితంగా నిర్వహించారు. అవసరమగు మందులను ఉచితంగా అందించారు. డాక్టర్ మహేష్ కుమార్ ఆధ్వర్యంలో సుమారు 310 ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ప్రతాప్ రెడ్డి, వైద్య బృందం డాక్టర్ మహేష్ కుమార్, నారాయణ, ఆనంద్, నవీన్, శ్రీనివాస్, సిబ్బంది పాల్గొన్నారు.

# సైదాపూర్ తొలి మహిళా ఎస్ఐ గా కొప్పుల స్వాతి



**సైదాపూర్ డిసెంబర్ 28 (జనంసాక్షి)** సైదాపూర్ పోలీసుస్టేషన్ తొలి మహిళ ఎస్సైగా కొప్పుల స్వాతి ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తామ న్నారు. అసాంఘిక కార్యక్రమా లు, జూదం, అక్రమ మద్యం తదితర వాటిపై ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు. పోలీసు సిబ్బంది నూతన ఎస్ఐకి శుభాకాంక్షలు తెలిపారు. ఇక్కడ పనిచేసిన ఎస్ఐ చదువాల తిరుపతి కరీంనగర్ సిసిఆర్బికి బదిలీపై వెళ్ళారు.

# రెండవరోజు కొనసాగుతున్న తృతీయసోపాన్ టెస్టింగ్ క్యాంపు



**పెద్దపల్లి, డిసెంబర్ 28 (జనంసాక్షి) :** భారత్ స్కాట్స్ అండ్ గైడ్స్ పెద్దపల్లి జిల్లా ఆధ్వర్యంలో సరస్వతి శిశు మందిర్ లో ఆదివారం త్రుతీయ సోపాన్ టెస్టింగ్ క్యాంపు ప్రారంభం కాగా. 27నుండి 29వరకు నిర్వహించే ఈ కార్యక్రమం లో ప్రవేశ్, ప్రథమ, ద్వితీయ, త్రితీయ సోపాన్ లో టెస్ట్ నిర్వహిస్తారు. ఈరోజు రామగుండం గాయత్రి విద్యా సంస్థల చైర్మన్ యెల్లంకి శ్రీనివాస్ ముఖ్య అతిథిగా విచ్చేసి స్కౌట్ ఝండా ఆవిష్కరించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లో జిల్లా సెక్రటరీ ఎస్ జ్యోతి, ఎగ్జామ్స్ లీడర్ ఆఫ్ కోర్స్. ప్రమోదిని , అమరజ్యోతి రామ విద్యానికేతన్, జెడ్.పి.హెచ్.ఎస్ గర్ల్స్ హైస్కూల్, విశ్వభారతి స్కూల్, గాయత్రి హైస్కూల్ పెద్దపల్లి, కేజీబీవీ రామగిరి, ముత్తారం, పాలకుర్తి, సుల్తానాబాద్, కాకతీయ స్కూల్ మంథని నుండి 76 గైడ్స్, 11మంది గైడకెప్టెన్స్, శిశుమందిర్ ఎచ్ ఎం శ్రీధర్ రాజు, రఘుసింగ్ పాల్గొన్నారు.

# జమ్మికుంట మండల సర్పంచుల ఫోరం అధ్యక్షునిగా మడికొండ సురేందర్ రావ్..



**జమ్మికుంట, డిసెంబర్ 28 (జనంసాక్షి):** జమ్మికుంట మండల సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులుగా మడికొండ సురేందర్ రావ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఇతనికి మద్దతుగా 11 మంది సర్పంచులు మద్దతు తెలిపారు. మద్దతు తెలిపిన వారిలో గండ్రపల్లె సర్పంచ్ తోట కవిత లక్ష్మణ్ ,బిజిగిరి షరీఫ్ సర్పంచ్ రాచపల్లి వనజ రాజయ్య,వెంకటేశ్వర్ల పల్లె సర్పంచ్ పోల్సాని వినోద నారాయణరావు, శంభుని పల్లె సర్పంచ్ రాసపల్లి కోమల సదానందం, అంకుశ పురం సర్పంచ్ కావడి కుమారస్వామి,సైదాబాద్ సర్పంచ్ పూప్పల రాజారామ్,పెద్దంపల్లి సర్పంచ్ ఎగిత పద్మ కుమార్,జగ్గయ్య పల్లె సర్పంచ్ గట్టు హేమలత వీరన్న ,నాగంపేట సర్పంచ్ కప్పల పోచయ్య ,పాపక్కపల్లె సర్పంచ్ గజనవేణి లక్ష్మి ఐలయ్య లు ఉన్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన సర్పంచుల ఫోరం అధ్యక్షున్ని జమ్మికుంట మాజీ మున్సిపల్ చైర్మన్ తక్కల్లపల్లి రాజేశ్వరరావు,జమ్మికుంట సింగిల్ విండో మాజీ చైర్మన్ పొనగంటి సంపత్,మాదిరెడ్డి వెంకటరెడ్డి బల్మూరి సుబ్బారావు, మాజీ ఎంపిటిసి తోట లక్ష్మణ్,రాజయ్య, పలువురు నాయకులు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.

# ప్రజా సంక్షేమం కాంగ్రెస్ తోనే సాధ్యం:మ్మెల్యే మేడిపల్లి సత్యం

**జనంసాక్షి,గంగాధర:** మండలంలోని మంగపేట గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ లింగాల లింగయ్య,ఉపసర్పంచ్ నల్ల హన్మంతు,మరియు వార్డు మెంబర్లు చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు,ఆదివారం గంగాధర ప్రజా కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన వారికి ఎమ్మెల్యే కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు,అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ సంక్షేమ పథకాల అమలు కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని నియోజకవర్గంలోని ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేస్తామని అన్నారు,ప్రజా సంక్షేమ పథకాలను అమలు చేయడంలో కాంగ్రెస్ పార్టీ ముందుంటుందని ఇచ్చిన మాట ప్రకారం ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను అమలు చేస్తోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామాల్లో అభివృద్ధి జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పురుమల్ల మనోహర్,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తోట కరుణాకర్,తోట సంధ్య,కరీం,మ్యాక వినోద్,తదితరులు పాల్గొన్నారు.

# లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ

## హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ ఒడితల ప్రణవ్ బాబు



**వీణవంక డిసెంబర్ 28 (జనంసాక్షి)** వీణవంక మండలంలోని ఇటీవల అనారోగ్యానికి గురి అయి చికిత్స నిమిత్తం తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ ఒడితల ప్రణవ్ బాబు వద్ద దరఖాస్తు చేసుకోగా వారికి రాష్ట్ర ప్రభుత్వం నుండి మంత్రి పొన్నం ప్రభాకర్ ఆధ్వర్యంలో 11 గ్రామాలకు గాను 15 మంది లబ్ధిదారులకు 5 లక్షల 71 వెయ్యిల రూపాయల చెక్కులు రావడం జరిగింది.ఆదివారం రోజున హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ ఒడితల ప్రణవ్ బాబు చేతుల మీదిగా హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ ఆఫీస్ లో ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎక్కటి రఘుపాల్ రెడ్డి, మండల సీనియర్ నాయకుడు ఎండీ సాహెబ్ హుస్సేన్,సర్పంచ్ లు గెల్లు శ్రీనివాస్ యాదవ్, శ్రీ రామోజు చంద్రమౌళి,మాజీ సర్పంచ్ లు మేకల ఎల్లారెడ్డి,పర్లపల్లి రమేష్, కంకణాల జగదీశ్వర్ రెడ్డి,వల్లెర్ల కిరణ్,అల్లపు రెడ్డి శ్రీనివాస్ రెడ్డి,గ్రామ అధ్యక్షులు రాచపల్లి సంపత్,ఎల్లపల్లి లక్ష్మణ్,తోపాటు లబ్ధిదారులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బ్రాహ్మణ వెల్ఫేర్ ట్రస్ట్ దశాబ్ది ఉత్సవంలో పాల్గొన్న మంత్రి శ్రీధర్ బాబు



**మంథని, (జనంసాక్షి) :** బ్రాహ్మణ అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్ వెల్ఫేర్ అసోసియేషన్, బ్రాహ్మణ వెల్ఫేర్ ట్రస్ట్ హైదరాబాద్ దశబ్ది ఉత్సవాలు ముగింపు కార్యక్రమం ఆదివారం తుని తపోవనం పీఠాధిపతులు సచ్చిదానంద స్వామిజీ స్వీయ పర్యవేక్షణలో, అధ్యక్షులు సుశీల్ కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి శ్రీధర్ బాబు చేతుల మీదుగా 2026 నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించారు.



# బోయిన్ పల్లిలో ఘనంగా కాంగ్రెస్ పార్టీ 141వ ఆవిర్భావ దినోత్సవం

**బోయిన్ పల్లి డిసెంబర్ 28 (జనంసాక్షి)** రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ 141వ ఆవిర్భావ దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జెండాను మండల కాంగ్రెస్ అధ్యక్షులు వన్నెల రమణారెడ్డి, ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్య పోరాటం నుంచి నేటి వరకు కాంగ్రెస్ పార్టీ ప్రజల హక్కుల కోసం పోరాడుతూ దేశాభివృద్ధిలో కీలక పాత్ర పోషించిందని పేర్కొన్నారు. ప్రజాస్వామ్య విలువలు, సామాజిక న్యాయం, సమానత్వమే కాంగ్రెస్ పార్టీ ఆశయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ బోయిని ఎల్లేష్ యాదవ్, మాజీ డిసిఎంఎస్ చైర్మన్ ముదిగంటి సురేందర్ రెడ్డి, సెస్ డైరెక్టర్ కొట్టపల్లి సుధాకర్, ఏ ఎం సి వైస్ చైర్మన్ నిమ్మ వినోద్ రెడ్డి,మాజీ జెడ్పిటిసి పులి లక్ష్మీపతి గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బీమ్ రెడ్డి మహేశ్వర్ రెడ్డి, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు కొడగాని వెంకటేష్,సర్పంచ్లు నల్లమోహన్,ఏనుగుల కనకయ్య,ఇల్లందుల రాజేశం,జంగం అంజయ్య,సుద్దాల మధు,గంగాధర లక్ష్మణ్,గంగయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మాదిగ జాగృతి జిల్లా కార్యవర్గం నియామకం





**సుల్తానాబాద్,డిసెంబర్ 28(జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లాలో ధర్మసమాజ్ పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేసేందుకు గాను మాదిగ జాగృతి ని పటిష్టం చేస్తూ, ఆదివారం జిల్లా కమిటీని ధర్మసమాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి చిలువేరు శ్రీకాంత్ మహారాజ్ ఆధ్వర్యంలో సమావేశం అనంతరం ఎన్నుకున్నారు. మాదిగ జాగృతి జిల్లా అధ్యక్షునిగా ఎదుల్ల శంకరయ్య, జిల్లా ఉపాధ్యక్షునిగా ఆవునూరి సతీష్, ప్రధాన కార్యదర్శిగా మాతంగి రేవంత్, కార్యదర్శిగా బూడిద మహేం దర్, ఆరేపల్లి జైకర్ బాబు, కోశాధికారిగా రమాకాంత్, కమిటీ సభ్యులుగా ఖ్యాదాసి రమేష్, కుక్క అవినాష్, ఆషాడం ముఖేష్, ఆషాడం విక్రమ్, సతీష్ తదితరులు నియామకమయ్యారు. ఈ సందర్భంగా, ధర్మసమాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి చిలువేరు శ్రీకాంత్ మహారాజ్ మాట్లాడుతూ పెద్దపెల్లి జిల్లాలో ధర్మ సమాజ్ పార్టీని బలోపేతం చేసేందుకు గాను మాదిగ జాగృతి ని ఏర్పాటు చేసి తద్వారా, గ్రామాలలో మళ్లీ పూర్వ వైభవానికి కృషి చేయాలని నూతన కమిటీకి సూచించారు. ఉద్యోగులు విద్యావంతులు యువత నాయకులు అందరూ కలిసి సమిష్టిగా పనిచేయాలని సూచించారు. ఈ సందర్భంగా మాదిగ జాగృతి జిల్లా అధ్యక్షునిగా ఎన్నికైన ఎదుల్ల శంకరయ్య, జిల్లా ఉపాధ్య క్షులు ఆవునూరు సతీష్, జిల్లా ప్రధాన కార్యదర్శి మాతంగి రేవంత్ మాట్లాడుతూ గతంలో డాక్టర్ విశారదన్ మహారాజ్ ఏ విధంగానైతే సాంస్కృతిక ఉద్యమం గా 14 సంవత్సరాల సుదీ ర్ఘ పోరాటం చేసి ధర్మసమాజ్ పార్టీని ఏర్పాటు చేసి అందులో ఎస్సీ, ఎస్టీ బీసీ మైనార్టీలకు పెద్దపీట వేస్తున్నారని, తిరిగి మాది గ జాగృతి ద్వారా బలమైన సాంస్కృతిక ఉద్యమాన్ని తీసుకు రావడానికి తమ వంతు కృషి చేస్తామని, మాపై నమ్మకంతో పదవులు అప్పగించినందుకు కృతజ్ఞతలు తెలిపారు.





## ఉపాధి హామీ పథకంలో గాంధీ పేరు తొలగిస్తే ఊరుకునేది లేదు..!

### కమాన్ పూర్‌లో కాంగ్రెస్ నాయకుల ధర్నా

**మంథని, (జనంసాక్షి) :**
పెద్దపల్లి జిల్లా కమాన్‌పూర్ మండల కేంద్రంలోని బస్టాండ్ వద్ద ఆదివారం ఉదయం కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఎస్.ఎస్.అన్వర్ జెండా ను ఆవిష్కరించారు. మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఎస్.ఎస్. అన్వర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో హాజరై వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేస్తున్నారని ఆరోపిస్తూ.. కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా కమాన్‌పూర్ మండల కేంద్రంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి తమ అభ్యంతరాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కమాన్‌పూర్ సర్పంచ్ రంగు సత్యనారాయణ గౌడ్, ఏఎంసీ చైర్మన్ వైనాల రాజు, ఎక్స్ ఎంపీపీ కోలేటి మారుతి, మాజీ పీఏసీఎస్ చైర్మన్లు ఇనగంటి భాస్కరరావు, సుతారి రాజేందర్, సిద్దిపల్లె పేరపల్లి సర్పంచ్ లు బంగారు కళ్యాణి మహేష్, బొంగోని సది గౌడ్, ఏఎంసి డైరెక్టర్ అబ్దుల్ రఫిక్, ఉప సర్పంచ్ లు గడ్డం రాజమహేందర్, రఫిక్ సోహెల్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు రెబల్ రాజు, అంబీరు శ్రీనివాస్, సయ్యద్ ఇక్బాల్, బొల్లంపల్లి తిరుపతి గౌడ్, తీగల రాజయ్య, జెమినీ గౌడ్, రంగు శ్రీను, బూస శీను, పిల్లి రాజు, మల్యాల మహేష్, పంజా సాయిరాం , మెరుగు కుమార్, మెడగొని విజయ్ పాటు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## స్వాతంత్ర్య పోరాటానికి నాయకత్వం వహించిన చారిత్రక కాంగ్రెస్ పార్టీది

### డిసిసి ప్రధాన కార్యదర్శి సూర సమ్మయ్య

**మంథని, (జనంసాక్షి) :**
పెద్దపల్లి జిల్లా పాలకుర్తి మండలంలో జాతీయ కాంగ్రెస్ పార్టీ 140 వ. ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా.. తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుధిళ్ళ శ్రీదర్ బాబు, పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు, రామగుండం శాసనసభ్యులు మక్కాన్సింగ్ రాజ్ ఠాగూర్ ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ జెండా పెద్దపల్లి జిల్లా డిసిసి ప్రధాన కార్యదర్శి, మాజీ సర్పంచ్ సూర సమ్మయ్య ఎగురవేశారు. ఈ సందర్భంగా సూర సమ్మయ్య మాట్లాడుతూ..స్వాతంత్ర్య పోరాటానికి నాయకత్వం వహించిన చారిత్రక కాంగ్రెస్ పార్టీది అని అన్నారు. మహాత్మా గాంధీ,జవహర్ లాల్ నెహ్రూ, సర్దార్ వల్లభాయ్ పటేల్,అంబేద్కర్ వంటి మహానుభావుల ఆలోచనలతో ముందుకు సాగిన పార్టీ కాంగ్రెస్ అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కన్నాల గ్రామ అధ్యక్షులు భూతగడ్డల రమేష్ ,భామల నాయక్ తండా గ్రామ సర్పంచ్ అఖిలఅంజి నాయక్ , ఉప సర్పంచ్ ఇస్లవత్ రాజేశ్వరి సరయ్య , మాజీ ఉప సర్పంచ్ బాధవత్ జ్యోతి శంకర్ నాయక్ , ఇస్లావత్ తిరుపతి,తండా సింగిల్ డైరెక్టర్ ఇస్లావత్ శక్లల్ వార్డు సభ్యులు బాధవత్ దేవా ఇస్లావత్ రాజేష్ భూక్యా తిరుపతి గ్రామ శాఖ అధ్యక్షులు భూక్యా రాజేష్ నాయక్ బసంత్ నగర్ వార్డు సభ్యులు బడుగు మహేందర్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గంగవ్వ, మహమూద్ ఆర్రిఫ్, సూర సంతోష్, కమిరే సురేష్, మల్క సురేందర్, భూతగడ్డల రమేష్, రత్నాకర్ రెడ్డి, సముద్రాల శ్రీనివాస్ యువ నాయకులు దాసరి సాగర్, మూడ్ రాజేష్, సంపంగి రాజు,సమ్మయ్య, నాగవత్ రాజు, బాలు నాయక్, మురళి, రాజేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.



## రెనే హాస్పిటల్ చైర్మన్ బంగారి స్వామి జన్మదినం సందర్భంగా మాతా శిశు కేంద్రంలో బ్లాంకెట్ , పండ్ల పంపిణీ

కరీంనగర్ జిల్లా బ్యూరో, డిసెంబర్ 28(జనంసాక్షి):
ఆదివారం రోజు రెనే హాస్పిటల్ చైర్మన్ ప్రొఫెసర్ డా.బంగారి స్వామి పుట్టిన రోజు ను పురస్కరించుకొని రెనే హాస్పిటల్ లో స్థానిక మాతా శిశు కేంద్రంలో సుమారు 250 మంది పేటెంట్లకు బ్లాంకెట్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా రెనే హాస్పిటల్ లో అతి త్వరలో రోబోటిక్ కీలు మార్పిడి చికిత్సను అందరికీ అందుబాటులోకి తీసుకు రావడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమం లో సీనియర్ గుండె వ్యాధి నిపుణులు డా.సురేష్ కుమార్, క్రిటికల్ కేర్ వైద్యులు డా. కృష్ణా రెడ్డి, పీస్ కమిటీ సభ్యులు యం. ఏ. గఫార్ లయన్, ఫహద్ సిద్ధికి, కాంగ్రెస్ నాయకులు అస్గర్ హుస్సేన్, అబ్దుల్ రెహమాన్, మహమ్మద్ తాజ్, నాగరాజులతో పాటు రెనే హాస్పిటల్ నాన్ క్లినికల్ డైరెక్టర్ మేకల అరవింద్ బాబు, లీగల్ అడ్వైజర్స్ సంతోష్ కుమార్, రాజేష్ , హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.



## గాంధీ చిత్రపటాలతో సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి నిరసన

**కరీంనగర్, డిసెంబర్ 28(జనంసాక్షి):**
జాతీయ ఉపాధి హామీ పథకానికి గాంధీ పేరు తొలగించడం పై సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి కరీంనగర్ రూరల్ మండలం దుబ్బపల్లెలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. గ్రామ సర్పంచ్ మోతె ప్రశాంత్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన నిరసన కార్యక్రమాన్ని ఉద్దేశించి సుడా చైర్మన్ నరేందర్ రెడ్డి మాట్లాడుతూ... గ్రామ స్వరాజ్యం కోసం పరితపించిన మహాత్మా గాంధీ పేరుతో ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు ఉపాధి కల్పించాలన్న ఉద్దేశంతో ఈ పథకాన్ని తీసుకొచ్చిందని కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం దాన్ని నిర్వీర్యం చేయడానికి కుట్ర పన్నిందని ఆ పథకానికి మహాత్మా గాంధీ పేరు తొలగిస్తూ పార్లమెంటులో బిల్లు ప్రవేశపెట్టడం సిగ్గుచేటని మండిపడ్డారు. ఈ కార్యక్రమం లో చర్లభుత్కూర్ సర్పంచ్ కూర నరేష్ రెడ్డి, చామనపల్లి సర్పంచ్ బోగోని ఐలయ్య, ఫకీర్ పేట్ సర్పంచ్ బొద్దుల విజయలక్ష్మి లక్ష్మణ్, ఉపసర్పంచులు అలువాల శ్రీకాంత్, బరిమద్దుల మధు, నాయకులు జగ్గాని కనుకయ్య, బుర్ర గంగయ్య, దీకొండ గంగయ్య, గాదె శ్రీకాంత్ రెడ్డి, వార్డు సభ్యులు ప్రేమలత, విజయలక్ష్మి, ప్రశాంత్, అనితగ్రామపెద్దలు మహిళలు పాల్గొన్నారు.



## జమ్మికుంటలో ఘనంగా కాంగ్రెస్ పార్టీ 141వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు..

**జమ్మికుంట, డిసెంబర్ 28 (జనంసాక్షి):**
భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ 141 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆదివారం జమ్మికుంట అంబేద్కర్ చౌక్ వద్ద కాంగ్రెస్ పార్టీ బ్లాక్ అధ్యక్షులు మొలుగూరి సదయ్య ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ రాట్నం జెండా ఎగర వేసి ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం మొలుగూరి సదయ్య రాజ్యాంగ పీఠికను చదివి కాంగ్రెస్ పార్టీ నియమ నిబంధనలకు, క్రమశిక్షణతో, ప్రభుత్వ పథకాలను ప్రజలకు అందే విధంగా కట్టుబడి ఉంటామని కాంగ్రెస్ పార్టీ నాయకులచే ప్రమాణం చేయించారు. అలాగే కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావం నుండి నేటి వరకు నిర్విరామ కృషి చేసి దేశ స్వాతంత్ర ఉద్యమంలో ఎందరో మహానుభావులు వారి పోరాటాలతో ప్రాణాలను సైతం లెక్క చేయకుండా ప్రాణాలు అర్పించారని అన్నారు.ఈ కార్యక్రమంలో జమ్మికుంట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుంకరి రమేష్, వ్యవసాయ మార్కెట్ వైస్ చెర్మన్ ఎర్రం సతీష్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు పొనగంటి మల్లయ్య,దేశిని కోటి, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ నాయినేని రాజేశ్వరరావు,పట్టణ మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాళ్ళు తోట స్వప,పుదరి రేణుక,యూత్ కాంగ్రెస్ కరీంనగర్ జిల్లా కార్యదర్శి మొహమ్మద్ సజ్జద్,యూత్ కాంగ్రెస్ జమ్మికుంట మండల అధ్యక్షులు బూడిగే శ్రీకాంత్, సేవాదళ్ జమ్మికుంట మండల అధ్యక్షులు పవన్,కొత్తపల్లి మాజీ ఉపసర్పంచ్ దేశిని శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు వెనిశెట్టి ప్రకాష్, పొనగంటి రవీందర్,పూదరి శివ కుమార్ గౌడ్,దొడ్డె నవీన్,పింగిలి రమేష్,చెంచాల శ్రీనివాస్,దొగ్గల భాస్కర్,నరిగే సుమన్,రోమల రాజకుమార్,గుల్లి జాఫన్,చాంద్ పాషా,దేవేంద్రా చారి,శ్రీనివాస్ యాదవ్,సుధాకర్, లింగ రావ్,ప్రవీణ్ గౌడ్,అజయ్ గౌడ్,రమేష్,చింటూ, ప్రణయ్ తదితరులు పాల్గొన్నారు.

